


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## ఇక 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి

- గంటల కొద్ది వేచి ఉండాల్సిన అవసరం లేదు
- స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించిన మంత్రి అనగాని

9



## సచివాలయంలో అగ్నిప్రమాదం

రెండో బ్లాకులో ప్రమాద ఘటన

పరిశీలించిన సీఎం చంద్రబాబు

పూర్తిస్థాయి విచారణకు హోంమంత్రి ఆదేశం

తుళ్లూరు పీఎస్‌లో కేసు నమోదు

3

# ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి






2

- ❑ అవసరాన్ని బట్టి పీహెచ్‌సీ, సీహెచ్‌సీలో వర్చువల్ వైద్యసేవలు
- ❑ వైద్యారోగ్య శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



## సీఎంను కలిసిన జెస్సీ

2

## బర్డ్ ఫ్లూపై ఆందోళన వద్దు

- బాలిక మృతి ఘటనపై ఐసీఎంఆర్ బృందం అధ్యయనం
- వ్యాధి నిరోధక శక్తి లేకపోవడం కారణం
- అపరిశుభ్రత, లెప్టోస్పిరోసిస్ కూడా..
- ఐసీఎంఆర్ బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష

2



## రూ.వెయ్యి కోట్ల ఆస్తిపై పేదలకు శాశ్వత హక్కు

***ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లోకేష్ ఉద్ఘాటన***

- పేదల రెండున్నర దశాబ్దాల కల నెరవేర్చాం
- నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా
- కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో ఛాలెంజ్ చేశా
- మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తా
- యర్రబాలెం గ్రామానికి చెందిన 248 కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్

4



## ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే



- మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం
- ఇళ్ల పట్టాల కోసం గతంలో జిరాక్స్‌లకే వేల రూపాయలు వెచ్చించారు
- అయినా ఎవరూ న్యాయం చేయలేదు
- నేడు రూపాయి అవినీతి లేకుండా పట్టాల పంపిణీ
- నీరుకొండలో 99, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్

7

## లోకేష్, ఆయన కుటుంబం చల్లగా ఉండాలి



- గత ప్రభుత్వంలో పట్టించుకున్న వారు లేరు
- లోకేష్ హామీ ఇచ్చిన విధంగానే రోడ్లు నిర్మించి, ఇళ్ల పట్టాలు అందించారు
- మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో ఓ వృద్ధురాలి భావోద్వేగం
- నడవలేకపోతున్న వృద్ధురాలి వద్దకు స్వయంగా వెళ్లి ఇంటి పట్టా అందించిన మంత్రి లోకేష్

8

## ఎప్పటికీ మీరే మంగళగిరికి మారాజు!

***మంత్రి లోకేష్‌కి ఇళ్లపట్టాల లబ్ధిదారుల దీవెనలు***



- ❑ వైసీపీ ప్రభుత్వంలో పేదల ఇళ్లను కూల్చేశారు
- ❑ నేడు లోకేష్ శాశ్వత పట్టాలు ఇస్తున్నారు
- ❑ ఆయన పేరు చెప్పుకుని సంతోషంగా బతుకుతాం
- ❑ మంత్రి లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు

5

**ముస్లింల పట్ల జగన్ ద్వంద్వ వైఖరి**
- మంత్రి రామానాయుడు ధ్వజం 9

**జగన్‌రెడ్డి నీచ రాజకీయాలను ముస్లింలు నమ్మరు**
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా 12

**వక్ఫ్ బిల్లుపై వైసీపీ డబుల్ గేమ్**
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ధ్వజం 11

**38 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం** 14

## ప్రతి నియోజకవర్గంలో

# 100 పడకల ఆస్పత్రి






- అవసరాన్ని బట్టి పీహెచ్‌సీ, సీహెచ్‌సీలో వర్చువల్ వైద్యసేవలు
- వైద్యారోగ్య శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 పడకలనుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు స్థాపించేలా కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మొత్తం 175 నియోజకవర్గాలకుగాను 100 పడకలకు పైగా సామర్థ్యమున్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయని, మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని, ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు.

### వర్చువల్ వైద్య సేవలు

విద్య-వైద్య రంగాలు తమ ప్రాధామ్యాలుగా చెప్పిన ముఖ్యమంత్రి... గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాలన్నారు. అన్యారోగ్యం బారిన పడిన తర్వాత వైద్యసేవలు అందించే పరిస్థితి నుంచి... ముందు జాగ్రత్తగా ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఆహారపు అలవాట్లను, జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా హైపర్ టెన్షన్, డయాబెటిస్ వంటి వ్యాధుల నుంచి చాలా వరకు బయటపడవచ్చన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు.

### కొత్తగా 13 డ్రగ్ డీ ఎడిక్షన్ సెంటర్లు

రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీ ఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడంతోపాటు, కొత్తగా మరో 13 డ్రగ్ డీ ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్య ఖాళీల భర్తీ, విజయనగరంలో కొత్తగా 8 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచడం, కొవ్వూరు-నిడదవోలు సీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేయడం తదితర అంశాలపైన మార్గదర్శకాలు జారీ చేశారు.

### కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్

కుప్పంలో అమలు చేస్తున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం డిజిటల్ నెర్వ్ సెంటర్ పురోగతి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ నెర్వ్ సెంటర్ దోహదపడుతుంది. దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల (88 శాతం) మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయి. అలాగే, పీఎం జన్మన్‌లో భాగంగా టీబీ ఎలిమినేషన్ కింద 82,693 గిరిజనులకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ చేయగా 5,072 మందికి పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 10,11,461 మంది గిరిజనులకు స్క్రీనింగ్ చేయగా 1,977 మందికి సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్‌గా తేలింది. రాష్ట్రంలో 95.60 శాతం జనన, మరణాల నమోదు జరిగింది. 13,26,621 శిశు ఆధార్‌లు జారీ అయ్యాయి.



## సీఎంను కలిసిన జెస్సీ

అమరావతి (చైతన్య రథం): ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీ రాజ్ శుక్రవారం సీఎం చంద్రబాబును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తైవాన్‌లో జరిగిన అంతర్జాతీయ తైవాన్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రెండు గోల్డ్, ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్‌ను జెస్సీరాజ్ సొంతం చేసుకున్నారు. ప్రతిభను కనబర్చిన జెస్సీరాజ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

# బర్డ్ ఫ్లూపై ఆందోళన వద్దు

- బాలిక మృతి ఘటనపై ఐసీఎంఆర్ బృందం అధ్యయనం
- వ్యాధి నిరోధక శక్తి లేకపోవడం కారణం
- అపరిశుభ్రత, లెప్టోస్పిరోసిస్ కూడా..
- ఐసీఎంఆర్ బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష




అమరావతి (చైతన్య రథం): నరసరావుపేటలో బర్డ్ ఫ్లూ వైరస్ లక్షణాలతో ఇటీవల బాలిక మృతి చెందిన ఘటనపై అధ్యయనం కోసం రాష్ట్రానికి వచ్చిన ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. నరసరావుపేటలో పర్యటన అనంతరం తనను కలిసిన ఐసీఎంఆర్ బృందంతో బాలిక మృతికి గల కారణాలను చర్చించారు.

బాలిక నుంచి సేకరించిన నమూనాలలో హెచ్5ఎన్1 లక్షణాలు బయటపడినప్పటికీ, ఇతర అనారోగ్య కారణాలు కూడా బాలిక మృతి చెందడానికి దారితీశాయని బృందం సభ్యులు చెప్పారు. ఉడికించని మాంసం తినడం, చిన్నారి కావడంతో వ్యాధి నిరోధకశక్తి లేకపోవడం, లెప్టోస్పిరోసిస్ (ఎలుకల విసర్జనవల్ల వ్యాపించే వ్యాధి), అపరిశుభ్ర వాతావరణం కూడా మృతికి కారణాలుగా తమ అధ్యయనంలో తేలిందన్నారు. ప్రస్తుతం ఆ పరిసర ప్రాంతంలో ఎలాంటి బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని, 8 బృందాలతో సర్వే చేపట్టామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. చిన్నారి కుటుంబ సభ్యులతో పాటు... బంధువులు, స్థానికుల నమూనాలు పరీక్షించామని... ఎవరికీ బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని చెప్పారు. దీనిపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటి కేసులు నమోదుకాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో యాంటీవైరల్ డ్రగ్స్ సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.

చైతన్యరథం



# సచివాలయంలో అగ్నిప్రమాదం

- రెండో బ్లాకులో ప్రమాద ఘటన
- పరిశీలించిన సీఎం చంద్రబాబు
- పూర్తిస్థాయి విచారణకు హోంమంత్రి ఆదేశం
- తుళ్లూరు పీఎస్‌లో కేసు నమోదు

అమరావతి (చైతన్య రథం): ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రెండో బ్లాక్ బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో ఈ ఘటన సంభవించింది. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ఎస్పీఎఫ్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సచివాలయంలోని రెండోబ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రులు అనిత, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ పేషీలు ఉన్నాయి.





## ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో తెల్లవారుజామున సంభవించిన అగ్నిప్రమాద ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్‌గుప్తా, హెూంమంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందని, ఏ సమయంలో చోటుచేసుకుందని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రతి చోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవ డానికి అవకాశం ఉంటుందని అన్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్ బృందం ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అవసరమైన ఆధారాలను సేకరించిందీ లేనిది అడిగారు. సచివాలయంలో అన్ని చోట్లా భద్రతా ప్రమాణాలన్నీ పాటిస్తున్నారా? లేదా? అన్నది ఆడిట్ చేయాలని సూచించారు. అనంతరం మొదటి బ్లాక్‌లోని బ్యాటరీ రూమ్‌ను కూడా సీఎం పరిశీలించారు. ఇటువంటి బ్యాటరీ గ్యాలరీనే రెండవ బ్లాక్‌లో అగ్నిప్రమాదానికి గురైందని సీఎంకు సీఎస్ వివరించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడి అపరిశుభ్రతపై అసంతృప్తిని వ్యక్తం చేసిన సీఎం, 24 గంటల్లో చెత్తనంతా క్లీన్ చేయాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో ఎక్కడా తాత్కాలికంగా కూడా చెత్త కనబడటానికి వీల్లేదని అన్నారు.

## పూర్తిస్థాయి విచారణకు హోంమంత్రి ఆదేశం

ఈ ఘటనపై హోంమంత్రి మంత్రి అనిత ఆరా తీశారు. బ్యాటరీలు ఉండే ప్రదేశంలో ప్రమాదం జరిగినట్లు అధికారులు ఆమెకు వివరించారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణకు మంత్రి ఆదేశించారు. బ్యాటరీ, యూపీఎస్ రూంలో ఫైర్ అలారం లేకపోవడంపై అనిత ఆరా తీశారు. సచివాలయంలోని అన్ని బ్లాక్‌ల్లో ఫైర్ అలారాలను తనిఖీ చేయాలని సూచించారు. మరోవైపు ప్రమాదంపై తుళ్లూరు పీఎస్‌లో కేసు నమోదైంది.







చైతన్యరథం



# రూ.వెయ్యి కోట్ల ఆస్తిపై పేదలకు శాశ్వత హక్కు

## ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లోకేష్ ఉద్ఘాటన

- పేదల రెండున్నర దశాబ్దాల కల నేరవేర్చాం
- నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా
- కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో ఛాలెంజ్ చేశా
- మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తాం
- మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తా
- యర్రబాలెం గ్రామానికి చెందిన 248 కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్





మంగళగిరి (చైతన్యరథం): బహిరంగ మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్లవిలువైన ఆస్తిపై పేదప్రజలకు శాశ్వత హక్కు కల్పిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజక వర్గంలో తొలి విడతలో 3వేల మందికి శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేస్తున్నామన్నారు. మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మంగళగిరి డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది పేద కుటుంబాలకు బట్టలుపెట్టి శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేశారు. మొదట బొక్కసం సంధ్య, పూర్ణచంద్ర రావు దంపతులకు బట్టలు పెట్టి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. మధ్యాహ్నం నీరుకొండ గ్రామానికి చెందిన 99 కుటుంబాలు, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేశారు. శుక్రవారం మొత్తం 546కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. జీవితంలో మనం తీసుకున్న కొన్నినిర్ణయాలు మనల్నే మార్చివేస్తాయి. 2019 ఎన్నికల్లో నేనొక నిర్ణయం తీసుకున్నా. నాకు పరిచయం లేని నియోజకవర్గంలో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నా. ఆ నియోజకవర్గం పేరే మంగళగిరి. ఆనాడు అతి తక్కువ సమయం ఉన్నందున నేనేంటో మీకు తెలియదు,మీరేంటో నేను తెలుసుకోలేకపోయా. నేనొచ్చిన 20 రోజులకే ఎన్నికలు ముగిశాయి. 5,300 ఓట్ల తేడాతో ఆనాడు నేను ఓడిపోయా. ఓడిపోయిన రోజు బాధకలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసిపెంచింది. కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడు నిర్ణయించుకున్నా.ఏ మెజార్టీతో ఓడిపోయానో దానిపక్కన సున్నా పెట్టుకుని గెలవాలనే లక్ష్యంతో ఓడిపోయిన మరుసటి రోజు నుంచి మీకోసం పనిచేశానని మంత్రి లోకేష్ చెప్పారు.



### మంగళగిరి ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలో దాదాపు 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఎన్టీఆర్ సంజీవని పేరుతో తాడేపల్లి, మంగళగిరిలో క్లినిక్‌తో పాటు దుగ్గిరాలలో మొబైల్ క్లినిక్ పెట్టి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాం. ఇప్పటికీ మందులు కూడా అందిస్తున్నాం. నీటి సమస్య ఉంటే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరుఅందించాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు నైపుణ్యశిక్షణ అందించాం. ఇంట్లో పెళ్లి జరిగితే బట్టలు పెట్టాం. నిరుపేద కుటుంబాలు సొంత కాళ్లపై నిలబడాలనే ఆలోచనతో తోపుడు బండ్లు అందించాం. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం కుట్టుమిషన్ శిక్షణ అందించడంతోపాటు వారికి కుట్టుమిషన్లు కూడా అందించాం. కోవిడ్ సమయంలో ఆక్సిజన్,మందులు సరఫరాచేశాం. అమెరికా డాక్టర్ల ద్వారా ఆన్‌లైన్‌లో చికిత్స కూడా అందించాం. అవసరమైన మందులు ఇచ్చాం. ఈవిధంగా మంగళగిరి ప్రజల కోసం సొంతఖర్చుతో 26సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశామని మంత్రి లోకేష్ వివరించారు.

### అందరికీ దిమ్మతిరిగే విధంగా గెలిపించారు

2024లో జరిగిన ఎన్నికల్లో అందరికీ దిమ్మతిరిగే విధంగా 91వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించి శాసనసభకు పంపించారు. 2024 ఎన్నికల ముందు రచ్చబండ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలను కలిశాను. అక్కడ పార్టీ జెండాలు,బ్యాక్ డ్రాప్‌లు లేవు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని ఆనాడు స్పష్టమైన హామీ ఇచ్చా. రెండున్నర దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారు. మూడు విడతలుగా ఇంటి పట్టాలు అందిస్తామని చెప్పా. సులభంగా చేసేవాటిని ప్రభుత్వ నిర్ణయం మేరకు మొదటి విడతగా అందిస్తాం. ఎండోమెంట్ భూములు, రైల్వే భూముల విషయంలో కొంచెంసమయం పడుతుందనిచెప్పా. అతికష్టమైన పని కాలువ, అటవీ భూముల్లో నివసిస్తున్నవారికి పట్టాలు ఇవ్వడం. అందరితో చర్చించేందుకు రెండు, మూడేళ్ల సమయం పడుతుందని,కానీ నేను చేసి తీరతానని ఆనాడు హామీ ఇచ్చానని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

### రెండున్నర దశాబ్దాల కల నెరవేర్చాం

ప్రజాప్రభుత్వం ఏర్పడి 10 నెలలైంది. పది నెలల్లో మొత్తం ఎన్యూమరేషన్ చేశాం.ఇంటికొలతలు తీశాం. అధికారులు, అన్నిపార్టీల నాయకులు వచ్చారు. కొలతలు తీసి వివరాలు కనుక్కున్నారు. తర్వాత నేనే స్వయంగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో అనేకసార్లు చర్చించి, ఏకంగా కేబినెట్‌కు తీసుకెళ్లి, కేబినెట్ ఆమోదం తెలిపిన తర్వాతనే ఈకార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నాం. అందరూ ఒక్కసారి గుండెపై చేయిపెట్టి ఆలోచించాలి. గత రెండున్నర దశాబ్దాల కల ఇది. అనేక మంది నాయకులను మీరుకలిశారు. జిరాక్స్ ప్రింటింగ్‌లకే ఎక్కువ ఖర్చు అయింది. అలాంటిది మేం కష్టపడి, మీ దగ్గర బాటిల్ నీళ్లు కూడా తాగకుండా, మీ కోసం కష్టపడి, అవినీతికి తావులేకుండా ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. మొదటి విడతలో మార్కెట్‌లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు కూటమి ప్రభుత్వం పేదలకు కల్పిస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు.

### అహర్నిశలు మీ గురించే ఆలోచన

నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా. వంద పడకల ఆసుపత్రి కోసం కేబినెట్‌లో అడిగితే ఎవరూ కాదనలేకపోయారు. దానికి కారణం.. మీరు నాకిచ్చిన మెజార్టీ. దేవాలయ అభివృద్ధికి నిధులు అడిగితే కాదనలేకపోయారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ గ్యాస్,భూగర్భ వాటర్.. చివరకు భూగర్భ కరెంట్ కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తాం. దీనికి కారణం మీరు నాకిచ్చిన మెజార్టీ. మీరు నాపైనా భరోసాతో గెలిపించారు. నాపై బాధ్యత పెట్టారు. అహర్నిశలు మీ గురించే ఆలోచిస్తున్నా. మీ తరపున పనిచేస్తున్నా. చేయాల్సిన అనేక కార్యక్రమాలు ఉన్నాయని మంత్రి లోకేష్ అన్నారు.

### ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తాం

ఓ వైపు సూపర్ సిక్స్ కార్యక్రమాలతో పాటు మంగళగిరిలో పార్క్‌లు, చెరువుల అభివృద్ధితో పాటు కల్యాణ మండపాలు, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, హ్యాండ్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుచేసి నేనిచ్చిన హామీలు నిలబెట్టుకుంటా. వంద పడకల ఆసుపత్రికి ఈ నెల 13న శంకుస్థాపన చేసి ఏడాదిలో 2026, ఏప్రిల్ 13న ప్రారంభిస్తాం. కూటమి ప్రభుత్వంలో మేం అందరం మీ కోసం వచ్చాం, మీకు సేవ చేసేందుకు వచ్చాం, మీ కోసం పోరాడేందుకు వచ్చాం. అహర్నిశలు మీ కోసం కష్టపడతాం. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

### కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చెప్పా

ఎన్నికలప్పుడు అందరం సర్వేలు చేస్తాం. సర్వేలో కుప్పం కంటే మంగళగిరి వెనుకబడి ఉంది. ఎంత పని చేశావు.. మంగళగిరి వెనుకబడి ఉందని చంద్రబాబు చెప్పారు. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చెప్పా.అప్పుడు ఎగతాళి చేశారు. కుటుంబ సభ్యులం అందరం ఉన్నాం. మీరెప్పుడైతే మెజార్టీ చూపించారో, చంద్రబాబు డిసైడ్ అయిపోయి కష్టపడ్డారని ప్రశంసించారు. మీ దగ్గర నుంచి మిగతా నియోజకవర్గాలు నేర్చుకోవాలని చెప్పారు.దానికి కారణం మీరు నాపై చూపించిన ప్రేమ, అభిమానం. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానని ఆనాడే చెప్పానని మంత్రి లోకేష్ తెలిపారు.

# ఎప్పటికీ మీరే మంగళగిరికి మారాజు!

## మంత్రి లోకేష్‌కి ఇళ్లపట్టాల లబ్ధిదారుల దీవెనలు

- గత వైసీపీ ప్రభుత్వంలో పేదల ఇళ్లను కూల్చేశారు
- నేడు లోకేష్ శాశ్వత పట్టాలు ఇస్తున్నారు
- ఆయన పేరు చెప్పుకుని సంతోషంగా బతుకుతాం
- మంత్రి లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజక వర్గాన్ని మంత్రి నారా లోకేష్ శాశ్వతంగా ఏలాలని ఆయన చేతుల మీదుగా శాశ్వత ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ఆకాంక్షించారు. కొండ, చెరువు, కాలువ పోరంబోకు, రైల్వే, ఎండో మెంట్ భూముల్లో దశాబ్దాలుగా నివాసముంటున్న నిరుపేద కుటుంబాలకు మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం పేరుతో శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీకి మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. మొదటి విడతలో 3వేల మందికి శాశ్వత ఇళ్లపట్టాలను అందజేస్తున్నారు.గురువారం ఉదయం ఉండవల్లి అమరారెడ్డి నగర్‌లోని రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి ఇంటికి స్వయంహావెళ్లిన మంత్రి లోకేష్..బట్టలు పెట్టి మొదటి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. శుక్రవారం యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను మంత్రి లోకేష్ అందజేశారు. దీంతో స్వయంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇళ్ల పట్టాలను అందుకున్న లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



### లోకేష్ పేరు చెప్పుకుని సంతోషంగా బతుకుతాం

మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెం గ్రామంలో ఎస్టీ సామాజికవర్గానికి చెందిన కుంభా తిరుమల, గోపీ దంపతులు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టా అందుకున్నారు. తిరుమల అనే మహిళ స్పందిస్తూ.. నా భర్త పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గత పదేళ్లుగా ఇద్దరు పిల్లలతో కలిసి యర్రబాలెం ట్యాంక్ వద్ద పూరిపాకలో నివాసం ఉంటున్నాం. వైసీపీ ప్రభుత్వంలో ఇళ్లను తొలగిస్తుండటంతో లోకేష్‌ని కలిసి మా ఆవేదన వ్యక్తం చేశాం. లోకేష్ మమ్మల్ని ఓదార్చి తమ ప్రభుత్వంలో శాశ్వత పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అన్నట్లుగానే ఇంటి పట్టా అందించారు. మాకు ఎంతో ఆనందంగా ఉంది. లోకేష్ పేరు చెప్పుకుని సంతోషంగా బతుకుతామని కృతజ్ఞతలు తెలిపారు.

### మంగళగిరిని లోకేష్ శాశ్వతంగా ఏలాలి

తమకు శాశ్వత ఇంటి పట్టా అందించిన మంత్రి నారా లోకేష్ శాశ్వతంగా మంగళగిరిని ఏలాలని యర్రబాలెం గ్రామానికి చెందిన 70 ఏళ్ల కాజ్జా భారతి అనే వృద్ధురాలు దీవెనలు అందజేశారు. ఎస్టీ సామాజికవర్గానికి చెందిన తాము కుమార్తెతో కలిసి యర్రబాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద పూరిపాక ఏర్పాటుచేసుకుని 17 ఏళ్లుగా నివాసం ఉంటున్నామన్నారు.

నా కుమార్తెకు ఇద్దరు సంతానం. భర్త లేదు. ప్రభుత్వం నాకు పెన్షన్ అందిస్తోంది. పూరిల్లు కావడంతో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మంత్రి నారా లోకేష్ ఇప్పుడు శాశ్వత పట్టా మంజూరుచేయడంతో నూతన ఇల్లు నిర్మించుకుంటామని సంతోషంగా చెప్పారు. పట్టా అందించి అండగా నిలిచిన మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.














చైతన్యరథం



# అబద్ధపు ప్రచారంతో అందలమెక్కిన వైయస్!

## 43ఏళ్ల టీడీపీ ఉజ్వల చరిత్ర -గుణపాఠాలు 6



-గురజాల మాల్యాద్రి,
ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### కాంగ్రెస్ కుట్రలు- బషీర్ బాగ్ పోలీస్ కాల్పులు

- కాంగ్రెస్ పాలనలో కరెంటులేని గ్రామాలు కోకొల్లలు. -నిత్యం కరెంటు కోతలు -వ్యవసాయ మోటార్లకు విద్యుత్ ఛార్జీలు అధికం.
- 1947 నుండి 1996 వరకు దాదాపు 50 ఏళ్లలో ఏపీలో విద్యుదుత్పత్తి సామర్థ్యం కేవలం 5,634 మెగావాట్లు.
- 1996 నుండి 2004 మధ్య చంద్రబాబు ప్రభుత్వం తొమ్మిదేళ్లలోనే అదనంగా మరో 5,061 మెగావాట్లు ఉత్పత్తి సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లను వేల కోట్లు ఖర్చు పెట్టి స్థాపించడమైంది. ఈ రకంగా రాష్ట్రానికి చంద్రన్న విద్యుత్ వెలుగులు తెచ్చారు.
- కేవలం రూ.1,300 కోట్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. దీనిపై వైయస్ నాయకత్వంలోని కాంగ్రెస్ దుష్ప్రచార ఉద్యమం చేసింది. వామపక్షాలు బషీర్‌బాగ్ వద్ద చేస్తున్న ఆందోళనలో కాంగ్రెస్ రౌడీలు దూరి పోలీసులపై దాడికి పాల్పడ్డారు. అక్కడ పోలీస్ కాల్పులు జరిగే విధంగా విధ్వంసం సృష్టించారు.
- పోలీసు కాల్పులపై హైకోర్టు నియమించిన కమిషన్‌ను కూడా రెచ్చగొట్టడంవల్లే పోలీసు కాల్పులు జరిగాయని నిర్ధారించాయి.
- బషీర్‌బాగ్ ఘటనను కొత్తగా పెట్టిన టీవీ9 శృతిమించిన ప్రసారాలు చేసి ప్రజల్ని తప్పుదోవ పట్టించాయి. కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో అబద్ధాల్ని ప్రచారం చేసి నమ్మించారు. ప్రభుత్వ ప్లస్‌ను మైనస్‌గా మార్చారు.
- 2004లో చంద్రబాబు ప్రభుత్వ ఓటమికి విద్యుత్‌పై కాంగ్రెస్ దుష్ప్రచారం ఒక ముఖ్య కారణంగా వున్నది.
- విద్యుత్ రంగంలో చంద్రబాబు సాధించిన ఘన విజయాల్ని క్షేత్రస్థాయిలో బ్రాండింగ్ చేయలేదు. కాంగ్రెస్ దుష్ప్రచారాల్ని, కుట్రల్ని సకాలంలో ఎక్స్‌పోజ్ చేయలేకపోవడం కూడా 2004లో ఓటమికి కారణాలుగా వున్నవి.

### చంద్రబాబుపై అలిపిరి ల్యాండ్ మైన్ బ్లాస్ట్- నక్సల్స్‌కు సహాయపడిన జగన్ స్నేహితుడు

- వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాల సమర్పణకు తిరుమల వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై పీపుల్స్ వార్ నక్సలైట్లు అలిపిరి సమీపంలో 01.10.2003న క్లెమోర్ బాంబులు బ్లాస్ట్ చేశారు.
- ఇలాంటి బ్లాస్ట్‌లో బ్రతికి బట్టకట్టినవారు లేరు. తమ కులదైవమైన స్వామివారే రాష్ట్రం కోసం తనని బ్రతికించారని చంద్రబాబు, ప్రజలు నమ్ముతారు.
- ఈ నేరానికి సంబంధించి నక్సలైట్లతోపాటు జగన్ స్నేహితుడు ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డికి తిరుపతి సెషన్స్ కోర్టు శిక్ష విధించింది. ఇతను నక్సలైట్లకు కొన్ని వస్తువులు అందించారని ఆరోపణలున్నవి.
- 2003లో వైయస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేసి అబద్ధాల్ని నమ్మించగలిగారు.
- 2004 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బ్లాస్ట్ జరగడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకొన్నది. ఎన్నికల ఓటమికి ఇది కూడా కొంత కారణమైంది.
- కాంగ్రెస్ కుట్రలతోపాటు ఇంటెలిజెన్స్ వైఫల్యం, ఎన్నికల వాయిదా వేసి ఆలస్యంగా జరపడం కూడా ఓటమికి కారణాలుగా వున్నవి.
- అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయం చేయడం ఎంత ముఖ్యమో ఆ విజయాలు క్షేత్రస్థాయిలో బ్రాండ్ చేయడం, ప్రతిపక్ష దుష్ప్రచారాల్ని, కుట్రల్ని సకాలంలో తిప్పికొట్టడం అంత ముఖ్యమని 2004 ఎన్నికల ఓటమి స్పష్టం చేస్తున్నది.

### 2004-09 వైయస్ పాలన - దోపిడీ

- 2004 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, సీపీయం, టీఆర్‌యస్‌తో ఎన్నికల పొత్తు పెట్టుకొన్నది. 185 సీట్ల గెలుచుకున్నది. 14.05.2004న ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. టీఆర్‌యస్‌కు 6 మంత్రి పదవులిచ్చారు.
- టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. 47 సీట్లు గెలుచుకున్నది. కాంగ్రెస్‌కు 38.56శాతం ఓట్లు రాగా, టీడీపీకి 37.59శాతం వచ్చాయి. తేడా 1 శాతం లోపే.
- ఒకవైపు ప్రకృతి విపత్తులు, రెండోవైపు వైయస్ ముఠా విద్యుత్ సమస్యపై విధ్వంసం సృష్టించడం, మూడోవైపు ప్రాంతీయ చిచ్చు, నాలుగోవైపు నక్సల్స్ థ్రెట్‌తో పార్టీ యంత్రాంగంలో ఎన్నికల ప్రచారాలకు ఇబ్బందులు వచ్చాయి. అలాగే చంద్రబాబు ప్రభుత్వం అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి చేసిన గొప్ప ప్రగతిని పార్టీ క్షేత్రస్థాయిలో బ్రాండింగ్ చేయలేదు. వైయస్ ముఠా దుష్ప్రచారాల్ని సకాలంలో తిప్పికొట్టలేదు -పై కారణాల వల్ల మంచి ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయింది.
- 2004 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ గెలిచి ప్రభుత్వం కొనసాగివుంటే ఈపాటికి ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లా కేంద్రాలు 23 మినీ సైబరాబాద్‌లు అయ్యేవి. గుజరాత్‌లాగా ఏపీలో ప్రభుత్వ స్థిరత్వం లేకపోవడం వల్లనే దక్షణ భారతదేశంలో ఏపీ వెనుకబడింది. ప్రభుత్వ స్థిరత్వం సాధిస్తే చంద్రబాబు ఆకాంక్షిస్తున్నట్టు ఏపీ దేశంలో ప్రథమ స్థానం సాధిస్తుంది.
- వైయస్ పాలనలో జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారు. వేల కోట్లు దోచుకుతిన్నారు. కృష్ణా నది మిగులు జలాలపై హక్కు కోరబోమని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు లేఖ ఇచ్చి వైయస్ రాయలసీమకు ద్రోహం చేశారు.
- చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్‌రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 7.8 శాతం కేటాయించగా, దాన్ని వైయస్ ప్రభుత్వం 3.9 శాతానికి తగ్గించి వేసింది.
- వైయస్‌తో పాటు ఇతర కాంగ్రెస్ సీయంలు విద్యుత్ ఛార్జీలు రూ.25 వేల కోట్లు పెంచారు.
- వ్యవసాయానికి చంద్రబాబు పాలనలో సబ్సిడీ 6.56 శాతం ఇస్తే, వైయస్ పాలనలో 4.79 శాతానికి తగ్గించారు. ప్రధాని మన్మోహన్ సింగ్ రైతు రుణమాఫీ ప్రకటించారు. అలా చేస్తే బ్యాంకులు దివాలా తీస్తాయని వైయస్ ప్రధానికి లేఖ రాశారు. వైయస్ పాలనలో 14,500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.
- 115 సెజ్‌లకు 2 లక్షల ఎకరాలు దారాదత్తం చేశారు. లేపాక్షి, వాన్‌పిక్ లాంటివి. ఉద్యోగ కల్పన నామమాత్రం. 1995-2004 మధ్య చంద్రబాబు పాలనలో హైదరాబాద్‌లో ఐటికి 667 ఎకరాలు కేటాయిస్తే.. అందులో 3 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చాయి.
- కరెంట్ కోతలు, అధిక విద్యుత్ చార్జీలవల్ల 2004-13 మధ్య వేల చిన్న మధ్య తరహా పరిశ్రమలు మూతబడి 30 లక్షలమంది ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయారు.
- 14 లక్షల ఇళ్లు కట్టకుండానే కట్టినట్లు తప్పుడు లెక్కలు రాసి 4 వేల కోట్లు మింగేశారు.
- లక్షా 20 వేల ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని వైఎస్ హామీ ఇచ్చి మొండి చేయి చూపారు. పైగా 22 వేల కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించారు. ఈ నిధులలో ఇడుపులపాయకు రోడ్లు వేసుకొన్నారు. ఫ్లైఓవర్లు, హుస్సేన్ సాగర్ శుద్ధి, రింగురోడ్లకు మళ్లించి కమిషన్లు కొట్టేశారు.
- ఏపీపీఎస్సీ వ్రాత పరీక్షల్లో అధిక మార్కులు తెచ్చుకున్న బీసీ విద్యార్థులకు ఇంటర్వ్యూలో నూటికి 20లోపే మార్కులు వేసి వైఎస్ రాజశేఖర రెడ్డి సామాజిక వర్గ విద్యార్ధులకు ఇంటర్వ్యూలో 90 మార్కుల వరకు ఇచ్చి వారిని సబ్ కలెక్టర్, డిఎస్పీలుగా నియమించి బీసీలకు ద్రోహం చేశారు.
- ఆయేషా మీరా అత్యాచారం, హత్యలో నేరస్తుల్ని కాపాడటానికి దళిత యువకుడు సత్యంను జైలు పాలు చేశారు. వాకపల్లె గిరిజన మహిళపై గ్యాంగ్ రేప్ చేసిన పోలీసుల్ని కాపాడారన్న ఆరోపణలున్నవి.
- ఓబుళాపురం ఇనుప గనులు కొల్లగొట్టారు. బాక్సైట్ కొల్లగొట్టారు. జలయజ్ఞంలో, సెజ్‌ల్లో దోచుకొన్నారు. వైఎస్ పాలనలో లక్ష కోట్లు దోచుకొన్నారు.
- క్విడ్ ప్రోకో ద్వారా జగన్ ముఠా రూ.43 వేల కోట్లు దోచుకొన్నట్టు సీబీఐ ఛార్జిషీట్ వేసింది. అరెస్ట్ చేసి 16 నెలలు జైలులో పెట్టారు. సోనియా గాంధీతో కుమ్మక్కయి బెయిల్ మీద ఉన్నారు.
- పరిటాల రవిని 24.01.205న పార్టీ ఆఫీసులో హత్య చేయించారు. ఈ కేసు నుండి జగన్‌ను కాపాడటానికి నిద్రలేని రాత్రులు గడిపానని ఆనాటి స్పీకర్ కిరణ్ కుమార్‌రెడ్డి చెప్పారు. వైఎస్ పాలనలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలు, ప్రజలు హత్యకు గురయ్యారు.
- రాజశేఖరరెడ్డి సంక్షేమ ప్రదాతగా ప్రచార హోరుతో ప్రజల్ని నమ్మించారు. రూ.75 ఫించన్ రూ.200 చేశామని గోరంతలు కొండంతల ప్రచారం చేశారు. అసలు ఫించను పథకం ప్రారంభించింది ఎన్టీఆర్. చంద్రబాబు 2014-19 మధ్య రెండొందల ఫించను రెండు వేలకు పెంచారు. ఇప్పుడు రూ.3వేల నుండి రూ.4వేలకు పెంచారు.
- వైఎస్ రైతు రుణ మాఫీ చేశారని నమ్మించారు. వాస్తవానికి ప్రధాని మన్మోహన్ సింగ్ రైతు రుణ మాఫీ చేశారు. ఆ సమయంలో రైతు రుణ మాఫీ చేస్తే బ్యాంకులు దివాళా తీస్తాయని వైఎస్.. ప్రధాని మన్మోహన్ సింగ్‌కు లేఖ రాశారు. ఇలా సంక్షేమంలో మోసం చేసి కూడా సంక్షేమ ప్రధాతగా వైఎస్‌ను ఆయన ముఠా నమ్మించింది. ఈ మోసాల్ని సకాలంలో టీడీపీ ఎక్స్‌పోజ్ చేయలేదు.

### ప్రతిపక్షంగా టీడీపీ ప్రజా పోరాటాలు

- కల్తీ విత్తనాలు, ఎరువుల కొరత, వైఎస్ బావమరిది మిక్సింగ్ ప్లాంట్‌లో నాసిరకం ఎరువులు సమస్యలపై టీడీపీ పోరాటాలు చేసింది.
- కృష్ణా జలాల పంపిణీలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా విజయవాడలో ధర్నా చేశారు.
- బాబ్లీ సహా అక్రమ కట్టడాలపై మహారాష్ట్రలో పోరాటాలు చేసి జైలుకెళ్ళారు.
- మహిళలు, విద్యార్థులు, యువతకు అండగా అనేక పోరాటాలు చేశారు.
- ధనయజ్ఞం, ఇనుప ఖనిజ దోపిడికి వ్యతిరేక పోరాటాలు చేశారు.
- శాసనసభలోనే వైఎస్ దుర్మార్గంగా చంద్రబాబును అవమానించారు. అయినా ప్రజల కోసం, రాష్ట్రం కోసం అవమానాలు, దాడుల్ని చంద్రన్న ఎదుర్కొన్నారు.

### 2009 ఎన్నికలు

- ఈ ఎన్నికల్లో వైఎస్ నాయకత్వంలో కాంగ్రెస్ గతంకన్నా 29 సీట్లు తగ్గి 156 ఎమ్మెల్యే స్థానాలు గెలిచింది. ప్రభుత్వ ఏర్పాటుకు 148 సీట్లు అవసరం కాగా, అంతకన్నా కేవలం 8 సీట్లే స్వల్ప మెజారిటీలో వైఎస్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఏర్పడింది.
- టీడీపీ గతంకన్నా 45 స్థానాలు పెంచుకొని 92 ఎమ్మెల్యే స్థానాల్ని గెలుచుకొన్నది.
- కొత్తగా ఏర్పడ్డ ప్రజారాజ్యం 18 స్థానాలు, లోక్‌సత్తా 1 స్థానంలో విజయం సాధించాయి. ప్రజారాజ్యం తరువాత కాంగ్రెస్‌లో విలీనమైంది. లోక్‌సత్తా కూడా వైఎస్‌కు అనుకూలంగా వ్యవహరించింది.
- ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడానికి వైఎస్ ఒక పథకం ప్రకారం ప్రజారాజ్యం, లోక్‌సత్తాను ప్రోత్సహించారని ఆరోపణలున్నవి. వాస్తవానికి ఈ పార్టీలు లేకుంటే 2009లో టీడీపీ గెలిచి ఉండేది.
- టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పడ్డ మహాకూటమిలో టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం పార్టీలు పోటీ చేశాయి. ఇందులో టీఆర్ఎస్‌కు 45 సీట్లు ఇవ్వగా.. అందులో 10 స్థానాలే గెలిచింది. టీడీపీ ఓటమికి టీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లివ్వడం ఒక కారణంగా వున్నది.

> **వ్యవసాయానికి చంద్రబాబు పాలనలో సబ్సిడీ 6.56 శాతం ఇస్తే, వైయస్ పాలనలో 4.79 శాతానికి తగ్గించారు. ప్రధాని మన్మోహన్ సింగ్ రైతు రుణమాఫీ ప్రకటించారు. అలా చేస్తే బ్యాంకులు దివాలా తీస్తాయని వైయస్ ప్రధానికి లేఖ రాశారు. వైయస్ పాలనలో 14,500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.**



# ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే



- అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం
- ఇళ్ల పట్టాల కోసం గతంలో జిరాక్స్‌లకే వేల రూపాయలు వెచ్చించారు
- అయినా ఎవరూ న్యాయం చేయలేదు
- నేడు రూపాయి అవినీతి లేకుండా పట్టాల పంపిణీ
- మంగళగిరి ప్రజలు పెట్టిన బాధ్యతను నా భుజస్కంధాలపై మోస్తున్నా
- ఇచ్చిన హామీ నిలబెట్టుకునేందుకే ఈ రోజు మీ ముందుకు వచ్చా
- నీరుకొండలో 99, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారా లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే అని, అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరి డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో నీరుకొండ గ్రామం, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలను మంత్రి లోకేష్ బట్టలు పెట్టి స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నీరుకొండకు చెందిన 99 మంది, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుందన్నారు. 2019లో మంగళగిరిలో పోటీచేయాలనే ఐడియా వచ్చింది. నాకు పరిచయం లేని నియోజకవర్గం ఇది. 21 రోజుల ముందు నాకు టికెట్ ఇచ్చారు. నేనేంటో మీకు తెలియదు, మీ సమస్యలేంటో నాకు అర్థం కాలేదు. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయా. దాంతో కసి పెరిగింది. ఓడిపోయిన రెండో రోజు నుంచే కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడే నిశ్చయించుకున్నాను. ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లు మీకోసమే అహర్నిశలు కష్టపడ్డా. 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఎన్టీఆర్ సంజీవని పెట్టి ఉచితంగా వైద్యం అందించాం. ఇంట్లో పెళ్లి జరిగితే బట్టలు పెట్టాం. నీటి సమస్య ఉంటే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాం. నైపుణ్య శిక్షణ అందించి యువతకు ఉద్యోగాలు కల్పించాం. సొంత నిధులతో మంగళగిరి ప్రీమియర్ లీగ్‌ను ఏర్పాటుచేసి క్రికెట్‌ను ప్రోత్సహించాం. వర్షాకాలంలో గ్రామాలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోతే గ్రావెల్‌ను, డస్ట్‌ను అందించామని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

## మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగరాశారు

2024 ఎన్నికల సందర్భంగా రచ్చబండ నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నా. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారు. తాము నివసిస్తున్న ఇళ్లకే పట్టాలు ఇవ్వాలని కోరారు. దూరంగా ఇస్తే పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడతామని చెప్పారు. 53వేల మెజార్టీతో నన్ను గెలిపించాలని అప్పుడు కోరా. ఎన్నికల సమయంలో సర్వేలు చేస్తారు. ఆ సర్వేల్లో కుప్పం, మంగళగిరిని చూస్తే.. మన మెజార్టీ తక్కువగా కనపడేది. నేను చంద్రబాబుతో పోటీ పడేందుకు ప్రయత్నిస్తా. ఇంత చేసినా తక్కువ మెజార్టీ ఏంటని అనుకున్నాం. ఎన్నికల తర్వాత కుటుంబ సభ్యులం బయట దేశానికి వెళ్లాం. అప్పుడు కుప్పం కంటే ఒక్క ఓటైనా నాకు ఎక్కువగా వస్తుందని చంద్రబాబుతో చెప్పా. కుర్రోళ్ల స్పీడ్ కాబట్టి.. అంత సీన్ లేదన్నారు. మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగరాశారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మంగళగిరిలో నాకు భారీ మెజార్టీ కట్టబెట్టి శాసనసభకు పంపారని మంత్రి లోకేష్ అన్నారు.

## నా బాధ్యత పెరిగింది

మంగళగిరి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడంతో నాపై బాధ్యత పెరిగింది. ఇంటి పట్టాలు ఒకరోజుతో అయ్యేపని కాదు. సులభంగా జరిగేవాటికి కొంతమందికి మొదటి ఏడాదిలోనే పట్టాలు ఇస్తామని చెప్పా. కొంతమందికి రెండేళ్లు, మూడేళ్లు పట్టవచ్చని ఆనాడే చెప్పా. గౌరవంగా బట్టలు పెట్టి, పసుపు, కుంకుమతో పట్టాలు ఇస్తానని చెప్పా. 3 వేలు పట్టాలు ఇచ్చేందుకు 6 రోజులు పడుతోంది. ఇచ్చిన హామీ నిలబెట్టుకునేందుకే ఈ రోజు లోకేష్ మీ ముందుకు వచ్చాడు. మీరు ఏ బాధ్యత అయితే నాపై పెట్టారో ఆ బాధ్యతను నా భుజస్కంధాలపై మోస్తున్నా. మీరు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా. అప్పుడే చంద్రబాబుతో, పవనన్నతో పోరాడి నిధులు తెచ్చేందుకు బలమొస్తుందని చెప్పా. ఈ రోజు నాకు ఆ బలం, శక్తి ఇచ్చారు. అందుకే కేబినెట్‌లో మంగళగిరికి వంద పడకల ఆసుపత్రి గురించి అడిగితే ఎవరూ కాదనలేదని మంత్రి లోకేష్ చెప్పారు.





## దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం

మంగళగిరిలో పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తున్నాం.కల్యాణ మండపాలు కడుతున్నాం. డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం కోసం భూగర్భ డ్రైనేజీ, నీరు, భూగర్భ గ్యాస్ అందిస్తాం. భూగర్భ కరెంట్ కూడా అందిస్తాం. మీరు పవిత్రమైన కార్యక్రమం కోసం వచ్చారు. దశాబ్దాలుగా అనేకమందికి శాశ్వత పట్టాల కోసం విజ్ఞాపనలు అందించారు. జిరాక్స్‌ల కోసమే వేల రూపాయలు ఖర్చుపెట్టారు. ఎవరూ న్యాయం చేయలేదు. వేదికపై ఉన్న జనసేన, బీజేపీ, తెలుగు దేశం నేతలు కలిసికట్టుగా మీ ఇంటికి వచ్చి కచ్చిత మైన కొలతలు తీశారు. మీ వద్ద నుంచి కనీసం టీ కూడా తాగకుండా పారదర్శకంగా పట్టాలు అందజేస్తు న్నాం. 3వేల కుటుంబాలకు వెయ్యి కోట్ల రూపాయల విలువైన పట్టాలు ఎన్డీఏ ప్రభుత్వం ఉచితంగా అంద జేస్తోంది. ఇది తొలి అడుగు మాత్రమే. చరిత్ర రాసేం దుకు వచ్చా. మీ అందరి ఆశీస్సులతో అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## స్వచ్ఛ భారత్‌లో మంగళగిరిని నెం.1గా చేయడమే నా లక్ష్యం

స్వచ్ఛ మంగళగిరి కోసం అధికారులు బాగా కష్ట పడుతున్నారు. పూడిక, చెత్తను తొలగిస్తున్నారు. 30 రోజుల్లో వెయ్యిటన్నుల చెత్త బయటపడింది. స్వచ్ఛ భారత్‌లో మంగళగిరిని నెం.1గా చేయడమే నా లక్ష్యం. అధికారులు, ప్రజాప్రతినిధులుగా మేము కష్ట పడతాం. ప్రతి రోజు చెత్త ఎత్తే కార్యక్రమం తీసుకుం టాం. పారిశుద్ధ్య కార్మికులు బాగా కష్టపడుతున్నారు. దయచేసి తిరిగి చెత్తవేయవద్దని కోరుతున్నా. చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్ బిన్‌ల్లో వేయాలని కోరుతు న్నా. సంవత్సరం ఓపిక పడతా. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తా. రెండో ఏడాది కర్ర పట్టుకుని తిరుగుతా. ఎవరి ఇంటి ముందైనా చెత్త కనపడితే మిమ్మల్నే నిల దీస్తా. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. మనలో కూడా మార్పు రావాలి. నాపై పెద్ద బాధ్యత పెట్టారు. ఎన్నో ఆశలతో నన్ను గెలిపించారు. మొదటి పది నెలల్లోనే శాశ్వత పట్టాలు అందిస్తున్నాం. సూపర్ సిక్స్ హామీ లు, నేను వ్యక్తిగతంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తా. వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో నిర్మి స్తాం. అందుకు మీ అందరి సహకారాలు కావాలి. నేను ఎక్కడికి వెళ్లినా మంగళగిరి నా గుండెల్లో ఉంటుందని మంత్రి లోకేష్ చెప్పారు.







# లోకేష్, ఆయన కుటుంబం చల్లగా ఉండాలి

- గత ప్రభుత్వంలో పట్టించుకున్న వారు లేరు
- లోకేష్ హామీ ఇచ్చిన విధంగానే రోడ్లు నిర్మించి, ఇళ్ల పట్టాలు అందించారు
- మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో ఓ వృద్ధురాలి భావోద్వేగం
- నడవలేకపోతున్న వృద్ధురాలి వద్దకు స్వయంగా వెళ్లి ఇంటి పట్టా అందించిన మంత్రి లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): మన ఇల్లు-మన లోకేష్..పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన అడిగొప్పల మల్లీశ్వరి అనే వృద్ధురాలు భావోద్వేగానికి గురయ్యారు. ఇంటి పట్టా అందుకునేందుకు స్టేజి వద్దకు వచ్చిన వృద్ధురాలు నడవలేకపోవడంతో స్వయంగా మంత్రి లోకేష్.. ఆమె వద్దకు వెళ్లి ఇంటి పట్టా అందించారు. పట్టా తీసుకున్న ఆమె ఆనందంతో కన్నీటి పర్యంతమయ్యారు. దేవుడు చల్లగా చూడాలంటూ మంత్రి లోకేష్‌ని దీవించారు. సంతోషం ఆపుకోలేని ఆమె మాట్లాడుతూ.. దాదాపు పదేళ్ల నుంచి మంగళగిరి రత్నాల చెరువులో నివాసం ఉంటున్నాం. రహదారి సౌకర్యం, తాగునీరు లేక ఇబ్బందులు పడ్డాం. అద్దె ఇళ్లలో జీవనం సాగించాం. ఎన్నికల సమయంలో రోడ్లు నిర్మిస్తామని, పట్టాలు ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. అన్నట్లుగానే రోడ్లు వేశారు, పట్టాలిచ్చారు. ఇబ్బందుల్లో ఉన్న మాలాంటి వారికి అండగా నిలిచిన ఆయన, ఆయన కుటుంబం చల్లగా ఉండాలి. ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. గత ప్రభుత్వంలో ఇళ్లలోకి నీరు వచ్చినా పట్టించుకున్న వారు లేరు. రత్నాలచెరువులో నివాసం ఉంటున్న వారికి లోకేష్ చేసిన సాయం మరువలేనిదంటూ కన్నీటిపర్యంతమయ్యారు. మాట్లాడలేక భావోద్వేగానికి గురైన ఆమెను మంత్రి లోకేష్ ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



















# ఇక 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి

- గంటల కొద్దీ వేచి ఉండాల్సిన అవసరం లేదు
- స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించిన మంత్రి అనగాని సత్యప్రసాద్
- తొలుత 26 జిల్లా కేంద్రాల రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రారంభం
- మొత్తం 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దశల వారీగా అమలు



అమరావతి (చైతన్యరథం): సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దస్తావేజుల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ సేవలను శుక్రవారం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పీ సిసోడియా, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ ఐజీ హరి నారాయణ, అడిషనల్ ఐజీ ఉదయ భాస్కర్, జాయింట్ ఐజీలు రవికుమార్, సరోజలతో కలిసి స్లాట్ బుకింగ్ అవగాహన కరపత్రాన్ని, పోస్టర్‌ను మంత్రి సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సులభతరంగా సేవలు అందించాలనే సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారిక వెబ్ సైట్‌లో స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏ రోజు వీలుంటే ఆ రోజు ఆ సమయానికి కొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గంటల కొద్దీ వేచి ఉండాల్సిన అవసరం లేదన్నారు. అమ్మకందారులు, కొనుగోలుదారులు, సాక్షులు వారికి వీలయిన సమయాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి పని పూర్తి చేసుకోవచ్చన్నారు. స్లాట్ ఆధారిత అపాయింట్‌మెంట్లు మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గిస్తాయన్నారు. శుక్రవారం నుంచి మొత్తం 26 జిల్లా కేంద్రాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, రాష్ట్రంలోని మొత్తం 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ స్లాట్ బుకింగ్ సిస్టమ్ దశలవారీగా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇప్పటికే గాంధీనగర్, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని, ప్రజల నుండి సానుకూల స్పందన వస్తోందని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసి డాక్యుమెంట్ సిద్ధం చేసుకొని ఫీజు కూడా కట్టేసి ఆ తర్వాత స్లాట్ బుక్ చేసుకుంటే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చిన 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయిపోతుందన్నారు. ఒక వేళ స్లాట్ బుకింగ్ చేసుకోలేకపోయిన వారు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వస్తే సాయంత్రం ఐదు గంటల తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా రూ. ఐదు వేల రూపాయల ప్రత్యేక ఫీజు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేస్తామని చెప్పారు. ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా వరుసగా వచ్చిన మూడు రోజుల సెలవుల్లో దాదాపు రూ.74 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఆదాయం లభించిందన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత ఆటోమ్యూటేషన్‌ను సులభతరం చేసేందుకు రిజిస్ట్రేషన్ సాఫ్ట్ వేర్‌ను రెవెన్యూ డేటాబేస్ తో అనుసంధానం చేశామన్నారు. ఎంఏ అండ్ యూడీ, డీటీసీపీ వంటి ఇతర శాఖలతోనూ అనుసంధానం ప్రారంభించామని, ఈ ప్రక్రియ ఈ నెల 15వ తేదీ నాటికి పూర్తవుతుందని తెలిపారు. ఈ అనుసంధానంతో ఆస్తిపై యాజమాన్యం ఉన్న వ్యక్తి మాత్రమే రిజిస్ట్రేషన్ చేయగలుగుతారని చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్, ఆస్తి యజమాని బదులు మరొకరు రిజిస్ట్రేషన్ చేయటం, నకిలీ డాక్యుమెంట్ల సృష్టి లాంటి రియల్ ఎస్టేట్ మోసాలను నివారించేందుకు శాఖ అనేక చర్యలు తీసుకుందన్నారు. ఆధార్ సేవలను రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనుసంధానం చేశామన్నారు. డాక్యుమెంట్లను సమర్పించినప్పుడు పార్టీల డిజిటల్ సంతకాలు కూడా తీసుకుంటారని, ఈ విధంగా ఆధార్ ఆధారంగా రిజిస్ట్రేషన్‌లో గుర్తింపును ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ నుండి ప్రశంసలు అందుకున్నామని చెప్పారు.

పేద ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో రెవెన్యూ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న, భూ యజమానులకు ఇబ్బందిగా ఉన్న నాలా యాక్ట్ ను రద్దు చేస్తున్నామన్నారు. 2024-25 ఏడాదికి రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గిందని అవినీతి పత్రిక సాక్షి వార్తలు రాసిందని, అయితే డబ్బు కోసం గడ్డితినే ప్రభుత్వం మాది కాదని అన్నారు. పేదల అభ్యున్నతి తోపాటు, అభివృద్ధిని కూడా సాధిస్తూ ఆదాయాన్ని పెంచుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం భూ అరచాకాలు చేసిందని, ఫ్రీ హోల్డ్ పేరుతో పెద్ద కుంభకోణానికి పాల్పడిందని విమర్శించారు.

రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోదియా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల శాఖలో వరుసగా తీసుకొస్తున్న సంస్కరణల కారణంగా అవినీతి తగ్గిపోయి పారదర్శకత పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఫేస్ లెస్, పేపర్ లెస్, క్యాష్ లెస్‌గా రిజిస్ట్రేషన్లు జరపాలనేది తమ లక్ష్యమని చెప్పారు.

## స్లాట్ బుకింగ్ విధానం ఇలా

రిజిస్ట్రేషన్ల శాఖ అధికారిక వెబ్ సైట్ registration.ap.gov.in లోని పబ్లిక్ డేటా ఎంట్రీ సిస్టమ్ ద్వారా డేటా మొత్తం ఎంట్రీ చేసి అప్లికేషన్ నెంబర్‌ను పొందాలి. ఆ తర్వాత స్లాట్ బుకింగ్ మాడ్యూల్‌లో అప్లికేషన్ నెంబర్‌ను ఎంటర్ చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఆ రోజు నుండి 15 రోజుల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. ఈ 15 రోజుల్లో ఖాళీగా ఉన్న స్లాట్‌ను డైనమిక్‌గా వెబ్ సైట్ ఎప్పుడూ చూపిస్తూ ఉంటుంది.

# ధాన్యం కొనుగోళ్లలో దళారులకు చోటులేదు

- ప్రతి బస్తా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- రైతుల సంతోషమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



వెంకటగిరి (చైతన్యరథం): ధాన్యం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, పండించిన ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో దళారులకు చోటు లేదన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం యాతలూరు గ్రామంలో పౌరసరఫరాల సంస్థ రైతు సేవా కేంద్రం ద్వారా రబీ ధాన్యం కొనుగోళ్లపై రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటుగా ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ విషయంలో రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలోనే 74 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి రూ.154 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధ్యేయం అన్నారు. జిల్లాలో 134 రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు చెల్లించకుండా పెండింగ్ పెట్టిన 1674 కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం వచ్చాక చెల్లించదని తెలిపారు. రైతుల అనుభవాలను, వారి కష్టాలను తెలుసుకొనడానికి యాతలూరు గ్రామానికి వచ్చానన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వాట్సప్ ద్వారా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసే టెక్నాలజీని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రైతులకు నచ్చిన రైసుమిల్లులకు ధాన్యాన్ని అమ్ముకోవచ్చునన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బు చెల్లించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారన్నారు. అయితే 24 గంటల్లోనే 90 శాతం మంది రైతులకు నగదు జమవుతోందని తెలిపారు. రైతు నుంచి ప్రతి బస్తాని కొనుగోలు చేస్తామని, రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. 17 శాతం తేమ ఉన్నప్పటికీ ధాన్యం కొనుగోలు చేయాలని మిల్లర్లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. గోతాల కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో జిల్లాకు ఐదు లక్షల గోతాలను అందజేశామన్నారు. రైతుల ఆవేదనను అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల బాధలు తెలుసుకొని ధైర్యం చెప్పాలన్నారు. పండించిన ధాన్యాన్ని ఎప్పుడు తీసుకొచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందజేస్తామన్నారు. రైతు సేవా కేంద్రంలో ధాన్యం అమ్మగానే.. అమ్మినట్లుగా, డబ్బులు పడినట్లుగా, మీరు సంతోషంగా ఉన్నారా.. ఫోన్ కు మెసేజ్‌లు వస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు వస్తున్నాయని, గతంలో మిల్లర్ల వద్ద నాలుగైదు రోజులు పడిగాపులు కాచేవారమని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు గంటల లోపల మిల్లర్లకు అప్పజెప్పి సంతోషంగా వస్తున్నారని మంత్రికి రైతులు వివరించారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గ్రామ సర్పంచ్ పెంచాలమ్మ, డీసీఓ లక్ష్మి, సివిల్ సప్లైస్ డీఎం సుమతి, మండల తహశీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల పట్ల జగన్ ద్వంద్వ వైఖరి

- వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకమంటూ కబుర్లు
- రాజ్యసభలో మద్దతుగా ఓటింగ్
- ఓటింగ్ పూర్తయిన తరువాత విప్ జారీ పేరుతో డ్రామాలు
- మంత్రి రామానాయుడు ధ్వజం




పాలకొల్లు (చైతన్యరథం): ముస్లింల పట్ల జగన్‌రెడ్డి ద్వంద్వ వైఖరి రాష్ట్రానికే కాకుండా యావత్ దేశానికి తెలిసిందని, ఆయన తీరుపై ముస్లిం వర్గాలు మండిపడుతున్నాయని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం పూలపల్లిలో కోటి ఆరు లక్షలతో జిన్నూరు ఛానల్ పంట కాలువ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మరోసారి జగన్ ద్వంద్వ ప్రమాణాల రాజకీయం బయటపడిందన్నారు. వక్ఫ్ బిల్లు విషయంలో ఎన్డీఏకు బలం ఉన్న లోక్‌సభలో వ్యతిరేకించి, కేంద్రానికి కీలకమైన రాజ్యసభలో అనుకూలంగా వైసీపీ ఓటు వేసిందని మంత్రి నిమ్మల ఆరోపించారు. జగన్ సూచనలతోనే రాజ్యసభలో బిల్లుకు మద్దతుగా వైసీపీ ఎంపీలు ఓటు వేశారన్నారు. ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు ఓటింగ్ పూర్తయిన తర్వాత విప్ జారీ అంటూ వైసీపీ డ్రామా ఆడిందన్నారు. ఓటింగ్ తరువాత విప్ జారీ చేయడం చరిత్రలోనే లేదన్నారు. రాజ్యసభలో మద్దతుపై జగన్ నిజ స్వరూపం మైనార్టీ వర్గానికి పూర్తిగా అర్థమయిందన్నారు. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు చివరి వరకు చెప్పిన వైసీపీ రాజ్యసభలో ఓటింగ్ సందర్భంగా నిశ్శబ్దంగా మద్దతు ఇవ్వటంతో ఆ పార్టీ కపట వైఖరి వెల్లడయిందన్నారు. జగన్ తీరుతో షాక్ తిన్న ముస్లిం వర్గాలు, వైసీపీ వెన్నుపోటు రాజకీయాలపై మండిపడుతున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా జగన్ తీరులో మార్పు లేదని, ఇప్పటికైనా కపట నాటకాలు లేకుండా వ్యవహరించటం నేర్చుకోవాలని మంత్రి రామానాయుడు హితవు పలికారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- **ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్యవైశ్యులంటే ఎనలేని గౌరవం**
- **పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలు**
- **రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలపమెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్**
- **విజయవాడలో ఆర్వవైశ్య సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి ఆత్మీయ సమావేశం**
- **పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**




విజయవాడ(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండగా ఉంటుందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్యవైశ్యులకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు వందశాతం పూర్తి చేశారని, ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలపమెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ తెలిపారు. శుక్రవారం విజయవాడలో ఆర్వవైశ్య సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రత్యేకం గా ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. కూటమి ప్రభుత్వమొచ్చాక ఆర్యవైశ్యులు భయం లేకుండా వ్యాపారాలు చేసుకుంటున్నారని, వైసీపీ హయాంలో ఆర్యవైశ్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారని మండిపడ్డారు. ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలపమెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలల పదవీ కాలంలో మూడు సార్లు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆర్వవైశ్యుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వ హించడం సంతోషంగా ఉందన్నారు. ఆర్యవైశ్యులంటే చంద్రబాబుకు ఎనలేని గౌరవ మని, సమాజంలో వెనకబడిన ఆర్యవైశ్యులను పైకి తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు అండగా నిలిచేందుకు పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమం ద్వారా పేదరికంలో మగ్గిపోతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆర్యవైశ్యులు ముందుకురావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పొట్టి శ్రీరాముల మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహి స్తామని, రాజధాని అమరావతిలో 58 అడుగులు పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నామని అందుకు రాష్ట్రంలోని ఆర్యవైశ్యులంతా సహకరించాలని కోరారు.

### ఆర్యవైశ్యులకు అండగా ఉంటా : ఎంపీ కేశినేని శివనాథ్

ఆర్యవైశ్యులు చేసే వ్యాపారాల్లో వచ్చే సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించి అండగా ఉంటానని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటంటే మాటేనని, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్స వాన్ని అధికారిక కార్యక్రమంగా చేపడతామని ఆర్యవైశ్యులకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వైసీపీ పాలనలో ఆర్యవైశ్యులను బెదిరించి విరాళాలు సేకరించారని, ఆ ఆగడాలతో విసుగు చెందిన వారు ఏకపక్షంగా కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిం దని, ఏ అవసరమొచ్చినా తను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

### ఆర్యవైశ్యులకు పెద్దపీట వేసిందే కూటమి ప్రభుత్వం : మంత్రి టీజీ భరత్

ఆర్యవైశ్యులకు పెద్దపీట వేసిందే ఎన్డీయే ప్రభుత్వమని, పెనుగొండ ప్రాంతానికి త్వరలోనే వాసవి పెనుగొండగా నామకరణం చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వనున్నారని మంత్రి టీజీ భరత్ తెలిపారు. గత ఎన్నికల్లో 95 శాతం వైశ్యులు టీడీపీకిఇ ఓటేయడం జరిగిందని, వారి అభివృద్ధికి తమ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులకు ఏ ఇబ్బంది వచ్చినా, వారి సమస్యలు పరిష్కరించేం దుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు.

### కూటమి పాలనలో ఆర్యవైశ్యులకు స్వేచ్ఛ: ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరమే ఆర్యవైశ్యులకు స్వేచ్ఛ లభించిందని జగ్గయ్యపేట టీడీపీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో ఆర్యవైశ్యుల వ్యాపారాలను దెబ్బతీశారని, కూటమి పాలన రాకతో ఆర్యవైశ్యులు నేడు ప్రశాంతంగా వారి వ్యాపారాలు వారు నిర్వహించుకుంటున్నారని, ఆర్యువైశ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో మరింత సంక్షేమాన్ని ఆర్యవైశ్యులకు అందించేందుకు చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు.






## ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరం



- **బాధిత విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది**
- **ఆత్మహత్యకు కారకులపై చట్ట ప్రకారం చర్యలు**
- **ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ**

అమరావతి (చైతన్యరథం): రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నానన్నారు.ఆ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఇటువంటి ఘటనలు చోటు చేసుకొన్నప్పుడు పోలీసుశాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలుచేపట్టడంతోపాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలి. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారు. కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార,హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలి. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోమ్‌శాఖ మంత్రి అనిత, రాష్ట్రడీజీపీతో చర్చిస్తానని పవన్ తెలిపారు.

## మద్యం కుంభకోణం.. కసిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**- సీఐడీ నోటీసులు కొట్టేయాలనే పిటిషన్ డిస్మిస్**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలకపాత్రధారిగా భావిస్తున్న నాటి ప్రభుత్వ సలహాదారు, జగన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖరరెడ్డికి హై కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మద్యం కుంభకోణంలో విచారణకు రావాలంటూ సీఐడీ జారీ చేసిన నోటీసులను కొట్టి వేయాలంటూ కసిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు తోసిపుచ్చింది. గురువారం ఇదే కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే.

జగన్‌తో తనకున్న సంబంధాలతో వైసీపీ అధికారంలోకి రాగానే కసిరెడ్డి ప్రభుత్వ సలహాదారు పదవిని పొందారు. ప్రభుత్వ సలహాదారు పదవి ద్వారా చేయాల్సిన పనిని పక్కనపెట్టేసిన కసిరెడ్డి మొత్తం మద్యం కుంభకోణానికి పథకరచన చేశారనే ఆరోపణలు



ఉన్నాయి. ఇందుకోసం ఆయన ఏకంగా ఓ ప్రత్యేక నెట్ వర్క్ నే ఏర్పాటు చేసి ఐదేళ్ల పాటు దానిని పకడ్బందీగా నిర్వహించారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ అధికారం దిగిపోగానే మద్యం కుంభకోణం వెలుగు చూసింది. కసిరెడ్డి ప్లాన్ వేస్తే ఆయన వెనకుండి వైసీపీ కీలక నేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తతంగాన్ని నడిపించారట. ఈ విషయాలను అటు సీఐడీ అధికారులతో పాటు ఇటీవల సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా బయటపెట్టారు. మద్యం కుంభకోణం మొత్తం కసిరెడ్డి చేతుల మీదుగానే జరిగిందని సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మద్యం కుంభకోణం కేసులో విచారణకు రావాలంటూ సీఐడీ అదికారులు కసిరెడ్డికి నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను కసిరెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. తనకు సీఐడీ అధికారులు జారీ చేసిన నోటీసులను రద్దు చేయాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ పై శుక్రవారం విచారణ చేపట్టిన హైకోర్టు.. కసిరెడ్డి వాదనను తోసిపుచ్చింది. అంతేకాకుండా సీఐడీ అదికారులకు సహకరించాలని, విచారణకు హాజరు కావాలని ఆయనకు సూచిస్తూ కసిరెడ్డి పిటిషన్‌ను కొట్టేసింది. ఈ వ్యవహారంలో తాము జోక్యం చేసుకోలేమని కూడా హైకోర్టు కసిరెడ్డికి తేల్చి చెప్పింది.

చైతన్యరథం

# విద్యావ్యవస్థలో రోల్ మోడల్‌గా ఆంధ్రప్రదేశ్

- విద్యార్థులు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- అద్దంకిలో 309 మందికి ఉచితంగా సైకిళ్లు
- రూ.1.38 కోట్ల సీఎం సహాయనిధి చెక్కులు





అద్దంకి (చైతన్యరథం): ఏపీలో పాఠశాల విద్యను దేశంలో నెంబర్ 1 స్థానంలో నిలిపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే వారి తల్లులకు ఏడాదికి రూ. 15 వేల చొప్పున ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా అద్దంకి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం 309 మంది విద్యార్థినులకు చిలకలూరిపేటకు చెందిన ఆసిస్ట్ అనే స్వచ్ఛంద సంస్థ సాయంతో ఉచితంగా కొత్త సైకిళ్లను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం సభలో మాట్లాడుతూ గతంలో ఇదే పాఠశాలలో కొంతమంది విద్యార్థిను లకు సైకిళ్లు అందజేశామని చెప్పిన మంత్రి.. విద్యార్థుల కోరిక మేరకు నేడు అందరికీ పంపిణీ చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పాఠశాల ల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలిపేందుకు అన్ని చర్యలు తీసుకుం టుందని వెల్లడించారు. విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ ప్రతినిధులతో పాటు విద్యా శాఖకు చెందిన అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

### రూ.1.38 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పరిధిలో శుక్రవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజా వేదిక నిర్వహించారు. అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం 89 మంది లబ్ధిదారులకు రూ.1.38 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.

# మూతపడిన గ్రానైట్ యూనిట్లను తెరిపిస్తాం

- మైనింగ్ రంగంలో ఆదాయాన్ని పెంచుతాం
- గత ప్రభుత్వంలో తప్పుడు కేసులు, వేధింపులు
- క్వారీలను హస్తగతం చేసుకుని దోచేశారు
- గనులు, భూగర్భవనరుల మంత్రి కొల్లు రవీంద్ర

ఒంగోలు(చైతన్యరథం): గత ప్రభుత్వంలో జగన్ అరాచకాలు, తప్పుడు కేసులు, వేధింపులతో మూతబడినా గ్రానైట్ యూనిట్లను తెరిపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా గొల్లాపల్లిలోని బిల్డింగ్ మెటీరియల్ సెజ్‌లో శుక్రవారం ఆయన పర్యటించారు. గ్రానైట్ స్లాబుల కటింగ్, క్వార్జ్ నుంచి బిల్డింగ్ మెటీరియల్ తయారీ యూనిట్లను స్థానిక ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ప్రకాశం జిల్లాలో 1500కి పైగా మైనింగ్ సంస్థలు ఉన్నాయని, ఒంగోలు సెజ్‌లో 100కి పైగా ప్లాంట్లు ఏర్పాటు చేయడం ఇక్కడి అవకాశాలకు నిదర్శన మన్నారు. గతంలో జగన్‌రెడ్డి మైనింగ్ శాఖ మొత్తాన్ని దోపిడీకి వాడుకున్నారని, మైనింగ్ కంపెనీలపై వేల కోట్ల పెనాల్టీలు వేసి మొత్తం కంపెనీలను హస్తగతం చేసుకునేందుకు కుట్రలు చేశారని మండిపడ్డారు. మైనింగ్ రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ఆదాయం పెంచేందుకు చొరవ చూపిద్దామని పిలుపునిచ్చారు. త్వరలోనే నూతన పాలసీ తో మైనింగ్ సమస్యల పరిష్కరిద్దామని కోరారు. ప్రాసెసింగ్ రంగంలో విస్తారమైన ఉద్యోగావకాశాలు, ఎగుమతితో ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలున్నాయని తెలిపారు. గతంలో క్వార్జ్ దోపిడీతో మైనింగ్ మొత్తాన్ని దోపిడీ చేయాలని చూశారన్నారు. కటింగ్, ప్రాసెసింగ్ రంగంలో అత్యాధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా శ్రమ తగ్గించడమే కాకుండా నూతన ఆవిష్కరణలకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మైనింగ్ వ్యవస్థలో ఆదాయాన్ని పెంచడంతో పాటు, ఉపాధి అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# పార్లమెంట్ సాక్షిగా వైపీపీ డబుల్ గేమ్



- మాట తప్పడం మడమ తిప్పడం జగన్ పేటెంట్
- తల్లి, చెల్లినే మోసగించారు..ప్రజలు ఓ లెక్కా
- అబద్ధాలతో ఓట్లు దండుకుని మైనార్టీలకు ద్రోహం
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై పార్లమెంటు సాక్షిగా వైపీపీ డబుల్ గేమ్ ఆడుతూ మైనార్టీలను మభ్యపెడుతూ మోసగిస్తుందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయం శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట తప్పడం మడమ తిప్పడం జగన్ పేటెంట్..ఇది జగమెరిగిన సత్యమన్నారు. గతంలో నా మైనారిటీలు అని పదే పదే చెప్పి వాళ్ల ఓట్లు దండుకుని అందలమెక్కి మోసగించాడు.. నేడు మళ్లీ వారి ఓట్ల కోసం రకరకాల నాట కాలు ఆడుతున్నాడని మండిపడ్డారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై జగన్‌రెడ్డి మోసగిం చాడు. ఈ విషయం పార్లమెంట్ సాక్షిగా బట్టబయలైంది. మోదీ అరెస్టు చేయిస్తాడేమో అని ఒక పక్క భయం, మైనార్టీల ఓట్లు ఎక్కడ పోతాయో అన్న ఇంకో రకమైన భయంతో లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి.. రాజ్యసభకు వచ్చేసరికి అను కూలంగా ఓటింగ్ చేసి డబుల్ గేమ్ ఆడారని పేర్కొన్నారు. పార్లమెంటు చరిత్రలో ఇప్పటి వరకు ఓటింగ్ అయిన తర్వాత విప్ జారీ చేసిన సంఘటనలు లేవన్నారు. మైనార్టీల విషయంలో జగన్ ఇంతటి మోసానికి పాల్పడటం దేశమంతా చూస్తోందని, నేషనల్ మీడియా కూడా కోడై కూస్తోందన్నారు. లోక్‌సభలో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఓటు వేసి రాజ్యసభలో అనుకూలంగా ఓటు వేయడం మైనార్టీలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. వ్యతిరేకంగా ఓటు చేయమని విప్ జారీ చేశామంటూనే జగన్ మళ్లీ విప్ వెనక్కి తీసుకుని రకరకాల డ్రామాలు ఆడారని ధ్వజమెత్తారు.

### మైనార్టీలకు అండగా చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ కూటమి భాగస్వామి పక్షాలుగా పూర్తి స్టాండ్‌తో ఉన్నాయి. ఈ బిల్లు ద్వారా మైనార్టీలకు ఎటువంటి నష్టం జరగకూడదనేదే చంద్రబాబు ఆలోచన. వక్ఫ్ క్లాజ్‌ల మీద పూర్తిస్థాయిలో చర్చించి జెపీసీ ఏర్పాటు అయ్యాక అనేక సవరణలు ప్రతిపాదించి వాటికి దగ్గరుండి అంగీకరించేలా చేయించారు. వైసీపీ, జగన్ స్టాండ్ ఏంటో బయటకు చెప్పలేదు. లోపల ఒకలా, బయట ఒకలా వ్యవహరించారు. వారి ప్రవర్తన చూసి అందరూ ఛీదరించుకుంటున్నారు. జగన్ తన ఎంపీల చేత రాజ్యసభలో అనుకూలంగా ఓటు వేయించారు. జగన్ మీద ఉన్న కేసులు భయంతోనే ఇలా వ్యవహరించి ఉంటాడని అనుమానిస్తున్నారు. టీడీపీ వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు ఉండా లన్న అంశాన్ని వ్యతిరేకించాం. కలెక్టర్ల స్థాయి అధికారుల నియామకం రాష్ట్రాలకు వదిలిపెట్ట మన్నాం. జేపీసీలో దాన్ని సాధించాం. ఈ విధంగా దాదాపు మూడు నాలుగు సవరణలు ప్రతిపాదించి వాటిని అమలు చేయించుకున్నాం. ముస్లిం నేతలు ఎవరైతే వైసీపీలో ఉన్నా రో వారు ఆలోచించాలి. మీ నాయకుడి అసలు సిగ్గుందా? అని ప్రశ్నించారు. గతంలో కూడా సీఏఏ బిల్లుపై అనుకూలంగా ఓటు వేసి బయటకు వచ్చిన విషయాన్ని ఆలోచిం చాలని మైనార్టీలను కోరారు.

### గత ప్రభుత్వంలో మైనార్టీలపై దారుణాలు

వైసీపీ హయాంలో ముస్లింలపై అనేక దాడులు జరిగాయి. అనేక దమనకాండలు చేశారు. అబ్దుల్ సలాం కుటుంబం ఏ విధంగా చనిపోయిందో అందరికీ తెలుసు. మిస్బా కేసు ఏ విధంగా జరిగిందో చూశాం. వైఎస్సార్ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబా ద్‌లో మత కలహాలు సృష్టించి అధికార మార్పిడి కోసం ఏ విధంగా ఊచకోత కోశారో అందరికీ తెలిసిందే. మత కలహాలు లేకుండా మత సామరస్యాన్ని చంద్రబాబు కాపాడా రు. కూటమి ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 3500 వక్ఫ్ ఆస్తులు డిజిటైషన్ చేసింది. జగన్ జీవో నెంబర్ 43 తీసుకొచ్చి వివాదాస్పదం చేశాడు. రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటిని నాశనం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా నే జీవో నెంబర్ 43ను రద్దు చేసింది. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డులో సుమారు 65 వేల ఎకరాలకు పైగా ఆస్తులు ఉన్నాయి. వీటిలో దాదాపు సగం అన్యాక్రాంతమయ్యాయి. వీటిపై వైసీపీ అధికారంలో ఉన్నన్నాళ్లు ఏ చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం వాటిని స్ట్రీమ్ లైన్ చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే క్లిష్టంగా ఉన్న 162 కేసులను పరిష్కరించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనారిటీలకు సబ్‌ప్లాన్ నిధులు రూ.2,512 కోట్లు కేటాయించాం. అంతేకాకుండా ఈ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్లో రూ. 5,434 కోట్లు కేటాయించింది అది గత ఏడాది బడ్జెట్ కన్నా రూ.1058 కోట్లు అధికం. పార్లమెంట్ సాక్షిగా ముస్లిం సమాజం పట్ల జగన్‌రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి బయటపడింది. తల్లి, చెల్లిని మోసం చేసిన జగన్‌రెడ్డికి ఓట్ల కోసం వర్గాలను వాడుకుని మోసం చేయడం పెద్ద లెక్కేమీకాదని ఘాటుగా విమర్శించారు.

చైతన్యరథం

# ఉద్యోగాల పేరుతో టోకరా

## రూ.2.50 కోట్లపైనే మోసం

**శ్రీకాకుళంకు చెందిన బాధితుడి గోడు**

**ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదు**

**ప్రజావినతుల్లో న్యాయం చేయాలని వినతిపత్రం**

**అర్జీలు స్వీకరించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాత య్యబాబు అర్జీలు స్వీకరించారు. మోసాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఉద్యోగాల పేరుతో రూ.90 లక్షలు, ఇతర మోసాలతో మరో కోటిన్నర తీసుకుని నెల్లూరు జిల్లాకు చెంది న గొల్ల బెనర్జీ అనే వ్యక్తి తనతో పాటు ఎంతో మందిని మోసం చేశాడని శ్రీకాకుళా నికి చెందిన దేశెట్టి రమణమూర్తి ఫిర్యాదు చేశాడు. అతని మోసాలపై గతంలో అర్జీ ఇస్తే అధికారులు ఫిర్యాదును పరిష్కరించకుండా క్లోజ్ చేశారని, అతనిపై ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదు చేయలేదని తెలిపాడు. అతనిపై కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చాడు.

తాము చెల్లారెడ్డిపాలెం గ్రామంలో స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు కట్టుకుంటుంటే పీట్టా పోలెరమ్మ, పోతిన వెంకటరావు, బొర్రా నాగేశ్వరరావు, బోయిన శ్రీనులు ధ్వంసం చేయడమే కాకుండా తమపై దౌర్జన్యానికి వచ్చి చంపుతామని భయపెడుతున్నారని బాపట్ల జిల్లా వేటపాలెం మండలం బోయినవారిపల్లె గ్రామానికి చెందిన నక్కల లక్ష్మి ఫిర్యాదు చేసింది. పోలీసులు కూడా అక్రమార్కులకే సహకరిస్తూ తమను ఇల్లు కట్టుకోకుండా బెదిరిస్తున్నారని.. తమకు న్యాయం చేయాలని ఆవేదన



వ్యక్తం చేసింది. లేదంటే తమకు చావే శరణ్యమని వాపోయింది.

2017-2018 మధ్య ఉపాధి హామీ కింద తాము చేసిన పనులకు ఇంకా డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నామని శ్రీ సత్యసాయి జిల్లా ఓడిచెరువు మండలం నారప్ప గారిపల్లి గ్రామానికి చెందిన వై.నాగిరెడ్డి తెలిపారు. తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

తన స్నేహితుడు చిర్రా రమేష్ తన వద్ద రూ.30 లక్షలకు పైగా డబ్బు తీసుకుని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన రావెల్ల బాలసుబ్రహ్మణ్యం ఫిర్యాదు చేశాడు. బ్యాంకులో లోన్ తీసుకుని డబ్బులు ఇచ్చానని.. లోన్ కట్టుకోవడానికి ఇబ్బందిగా ఉందని.. డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు.



కొర్రపోలూరు గ్రామంలో దాదాపు 700 ఎకరాల డి పట్టా భూములను రెవెన్యూ అధికారులు డబ్బులు తీసుకుని ఇతర ప్రాంతాల వారికి ఇచ్చారని నంద్యాల జిల్లా గడివే ముల మండలానికి చెందిన దేశం సత్యనారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. వాటిని రద్దు చేసి గ్రామంలోని పేదలకు ఆ భూములను పంచాలని విజ్ఞప్తి చేశాడు. గడివేములకు చెందిన జెడ్పీటీసీ చంద్రశేఖర్‌రెడ్డికి దాదాపు 50ఎకరాల పట్టా భూమి ఉన్నా వారి కుటుంబ సభ్యులకు కొర్రపోలూరు గ్రామ డి పట్టా భూములను కేటాయించారని, వాటిని పేదలకు పంచాలని కోరారు. అలాగే గడివేములలో గత ప్రభుత్వంలో జగనన్న కాలనీలో అనర్హులకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని వాటిపై విచారించి అర్హులకు కేటాయించాలని అభ్య ర్థించారు.

గుర్తుతెలియని వ్యక్తి 9111179316 నెంబర్‌తో తనకు ఫోన్ చేసి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మించి తన వద్ద నుంచి రూ.22 లక్షలు ఫోన్ పే ద్వారా అతని అకౌంట్ నెంబర్ 34681588946కు డబ్బులు కొట్టించు కున్నాడని కర్నూలు టౌన్‌కు చెందిన గద్ద ఎబినేజరు ఫిర్యాదు చేశాడు. తర్వాత అతని నుంచి ఎటువంటి స్పందన లేదని.. తనను మోసం చేసి వ్యక్తిపై సైబర్ క్రైమ్ పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.







# మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండ

- **వారి మనోభావాలు చంద్రబాబు గౌరవిస్తున్నారు**
- **అందుకే వక్ఫ్ బిల్లుకు సవరణలు సూచించారు**
- **జగన్‌రెడ్డి నీచ రాజకీయాలను నమ్మే స్థితిలో లేరు**
- **టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా**



మంగళగిరి (చైతన్యరథం): ముస్లింలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్ని కల్లో కూటమికి 164 సీట్లు వచ్చి అఖండ విజయం సాధించడంలో ముస్లింలు కీలక పాత్ర పాత్ర పోషించారన్నారు. రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న వారు చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆకాంక్షతో అన్ని వర్గాలతో పాటు ముస్లిం సమాజం కూడా కూటమికి అండగా నిలిచిందని వివరించారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటుకు రాగా మూడు ఇబ్బందికర అంశాలు గుర్తించి చంద్రబాబు వాటికి సవరణ చేయించడాన్ని ముస్లిం సమాజం హృదయ పూర్వకంగా అభినందిస్తోందని తెలిపారు. 22 మంది సభ్యులు ఉంటే అందులో నలుగురు ఎక్స్‌అఫిషియో మెంబ ర్లుగా ముస్లిమేతరులు ఉండాలన్న అంశంపై టీడీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. చివరకు కనీసం ఆ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టానికి వదిలేయండని చంద్రబాబు సూచించగా దాన్ని సూత్రపాయంగా కేంద్రం అంగీకరించిందని తెలిపారు. మైనార్టీల మనోభావాలకు ఏ రకమైన ఇబ్బంది కలిగినా చంద్రబాబు అంగీకరించరు. ముస్లిం సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావడంలో ఆనాడు ఎన్టీఆర్ కృషి చేస్తే.. నేడు చంద్ర బాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై దారుణంగా వ్యవహరిస్తున్న జగన్‌రెడ్డి ముస్లిం సమాజాన్ని మభ్యపెట్టి అబద్ధాలు చెబితే వినే పరిస్థి తుల్లో లేరని హితవుపలికారు. సీఏఏ, ఎన్ఆర్‌సీ, ఆర్టికల్ 370 విషయాల్లో పార్లమెంట్ లో చట్టాలు చేస్తుంటే జగన్‌రెడ్డి ఏ ఒక్క సవరణ అడిగిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. నిన్న జరిగిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై లోక్‌సభలో వ్యతిరేకించి రాజ్యసభలో జగన్ మద్ద తు ఇచ్చారు. ఇంత నీచమైన రాజకీయాలు చేయాల్సిన అవసరమేమిటి? అని ప్రశ్నించా రు. లోక్‌సభలో నీ బలం అవసరం లేదు..రాజ్యసభలో బలం అవసరం అనే ఉద్దేశంతో మద్దతు ఇచ్చిన జగన్‌ను ఈ ముస్లిం సమాజం నమ్మే పరిస్థితి లేదన్నారు.

### మైనార్టీల ద్రోహి జగన్‌రెడ్డి

వైసీపీ హయాంలో బడ్జెట్‌లో వేల కోట్లు పత్రికా ముఖంగా చూపించి ఒక్క రూపాయి కూడా మైనారిటీ కార్పొరేషన్‌కు ఇవ్వలేదు. ఒక్క ముస్లిం బిడ్డను ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపించిన పాపాన పోలేదు. విజయవాడలో హజ్ హౌస్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేస్తే ఆ జీవోను కూడా రద్దు చేసిన వ్యక్తి జగన్. ఇది మైనార్టీలకు ద్రోహం చేయడం కాదా? ఇదంతా ముస్లిం సమాజానికి తెలిసే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ని 11 సీట్లకు పరిమితం చేశారు. అన్ని వర్గాలను ఇలానే మోసం చేశారు. అన్ని వర్గాలకు బడ్జెట్‌లో వేల కోట్లు చూపించి నవరత్నాల్లో తీసుకోమని చెప్పటం దారుణమైన విష యం. ఈ విషయాల్లో చంద్రబాబు చిత్తశుద్ధిని శంకించే ధైర్యం వైసీపీ నాయకులకు, జగన్‌రెడ్డికి లేవు. ఆనాడు ఎన్టీఆర్ మతకలహాలు ఆపినా, మత సామరస్యాన్ని కాపాడి నా, మొట్టమొదటి మైనారిటీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారి కాళ్ల మీద వారు నిల బడడానికి కృషి చేసినా, హజ్ హౌస్ నిర్మించినా, కబర స్థానాలు నిర్మాణం చేసినా, మసీదులు నిర్మాణం చేసినా, ముస్లిం బిడ్డలను విదేశాలకు పంపించినా, మైనార్టీ కార్పొ రేషన్‌కు వేల కోట్ల నిధులు ఇచ్చినా, సబ్‌ప్లాన్ తీసుకొచ్చినా, ఉర్దూ రెండో భాషగా తీసు కొచ్చినా అది ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమైంది. ముస్లిం సమాజంలో చైతన్యం లేదని వైసీపీ నాయకులు అనుకుంటున్నారు. జగన్‌రెడ్డి చేసిన అరాచకాలు, అవమానాలను మైనార్టీలు మరచిపోలేదు. అత్యంత దారుణంగా చంపిన విధానాలు, వారి అవమానాలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న మైనార్టీల కుటుంబాలు ఎట్టి పరిస్థితిలో వారిని క్షమించే పరిస్థితిలో లేదన్నారు. ఏ మతానికి, ఏ కులానికి ఇబ్బంది లేకుండా చూసే తత్వం, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు ధ్యేయం. రాష్ట్రాన్ని రూ.12 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టి జగన్‌రెడ్డి నాశనం చేశాడు. అలాంటి రాష్ట్రాన్ని బాగు చేయాలంటే నూటి కి నూరు శాతం కేంద్ర సహకారం అవసరం. లోకేష్, చంద్రబాబు విదేశాల నుంచి సంస్థలను తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలకు ఉద్యోగావకాశాలు కల్పించాల న్న సంకల్పంతో పనిచేస్తున్నారు. రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారో మైనార్టీలు ఆలో చించాల్సిన అవసరం ఉందని కోరారు.

చైతన్యరథం

# పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహం

- నూతన ఇండస్ట్రీయల్ పాలసీతో ప్రయోజనాలు
- పరిశ్రమల స్థాపనలో దేశంలో టాప్‌లో నిలుపుతాం
- ఇప్పటికే రాష్ట్రానికి రూ.8.5 లక్షల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్రంలో 175 ఇండస్ట్రీయల్ పార్కులకు సన్నాహాలు
- 2 నెలల్లోపు ప్రతి జిల్లాలో ఒకటి ఏర్పాటుకు చర్యలు
- రెండేళ్ల లోపు మండలానికొకటి దిశగా కార్యాచరణ
- మంత్రులు టి.జి.భరత్, కొండపల్లి శ్రీనివాస్
- పారిశ్రామికాభివృద్ధి గైడ్‌లైన్స్, వెబ్ పోర్టల్ ప్రారంభం



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్ధేశంలో రాష్ట్రంలో యువ, నూతన పారిశ్రామికవేత్తలకు ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీని తీసుకువచ్చిందని, అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రానికి రూ.8.5 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినట్లు పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్, ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్‌మెంట్, రిలేషన్స్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో శుక్రవారం రాష్ట్రంలో పారి శ్రామిక అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి ప్రగతిశీల విధానాల కోసం కార్యాచరణ మార్గదర్శకా లను వారు విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించా రు. టి.జి.భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలు పారిపోయారన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తూ అవస రమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బకాయి ఉన్న సబ్సిడీలను కూడా అతి త్వరలోనే విడుదల చేయనున్నామని హామీ ఇచ్చారు. దేశంలోనే బెస్ట్ ఇన్సెంటివ్‌లను అందించే రాష్ట్రం ఏపీగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రం చేపట్టిన తరువాత నూతన పారిశ్రామిక విధానం తీసుకురావడంతో పాటు గత ప్రభుత్వం విడుదల చేసిన పాలసీకి సైతం గైడ్‌లైన్స్ రూపొందించడం జరిగిందని తెలిపారు. కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో రెండు నెలల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తామని, అలాగే మరో రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 175 ఇండస్ట్రీయల్ పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కనీసం మండలానికో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నా మని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగ కల్పనలో భాగంగా ఇప్పటి నుంచే పారిశ్రామిక అనుకూల విధానాలు అవలంభిస్తున్నామన్నారు. దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా ఇండస్ట్రీయల్ పాలసీ రూపొందించి అమలు చేయనున్నామ ని తెలిపారు. ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా సీఎం ఆధ్వర్యంలో ముందుకు వెళుతున్నామని వివరించారు. పీ-3, పీ-4 విధానంలో ఇండస్ట్రీయల్ పార్క్‌లను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. పారిశ్రామికంగా ప్రైవేటు పార్కులు ఏర్పాటు చేయాలన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కూడా ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహకాలు అందించే లా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

### ఫీల్డ్ విజిట్ తొలగింపు.. పోర్టల్‌లో యూనిట్ల అప్‌లోడ్

పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో భాగంగా పరిశ్రమల ఏర్పాటులో ఫీల్డ్ విజిట్‌ను తొలగించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఎర్లీబర్డ్ పోర్టల్ ద్వారా నూతన పారిశ్రామికవేత్తలు తమ యూనిట్ల వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఉద్యోగ కల్పనకు అధిక అవకాశం ఉన్న పరిశ్రమలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం ఏపీ ఇండస్ట్రీయ ల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఎంఎస్ఎంఈ, ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 గైడ్‌లైన్స్‌ను మంత్రులు విడుదల చేశారు. అలాగే వెబ్ పోర్టల్‌ను మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఎం ఈడీసీ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌రావు, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జా బాబూరావు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గద్దం శేఖర్‌బాబు, ఏపీఎంఎస్ఎంఈడీసీ సీఈవో ఎం.విశ్వ, పారిశ్రామికవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాల్లో వైసీపీ నేతలు దోచేశారు

- పనులు చేయకుండానే డబ్బు కాజేశారు
- మంత్రి కొలుసు పార్ధసారధి ఎదుట గోడు
- క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ





నెల్లూరు (చైతన్యరథం): పేదల ఇళ్ల నిర్మాణాల్లో దోచుకున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారథి స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలం వరిగొండ గ్రామం లో జగనన్న కాలనీ పేరుతో చేపట్టిన హౌసింగ్ లేఅవుట్‌ను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, హౌసింగ్ ఎండీ రాజబాబుతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలిం చారు. పది అడుగులు ఉండాల్సిన పిల్లర్ నాలుగు అడుగులు కూడా లేకపోవడం, బబుల్ డిజైన్‌ను విస్మరించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గోడలు అత్యంత నాసిరకంగా ఉండ టం, అనేక ఇళ్లకు పిల్లర్లు కూడా వేయకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. సగానికి పైగా బిల్లులు చేసేసుకున్నా ఇళ్ల నిర్మాణం బేస్ మట్టం స్థాయి దాటకపోవడం, అవి కూడా కాలితో తంతే కూలి పోతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేఅవుట్ చదును పేరుతో రూ.46.28 లక్షలు డ్రా చేసినా ఒక్క తట్ట మట్టి పోయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మాయమాటలు చెప్పి బ్యాంకు ఖాతాల్లో పడిన నగదుకు కూడా వైసీపీ నేతలు తీసుకుని మోసం చేశారని పలువురు మహిళలు బోరుమన్నారు. ఇళ్ల నిర్మాణాల కు సంబంధించి తాము నష్టపోయామని, తమ అకౌంట్లో పడిన డబ్బులను కూడా సంత కాలు పెట్టించుకుని తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేయకుండానే బిల్లులు పెట్టి డబ్బులు కాజేశారని, తమ ఇల్లు కట్టించకుండా తమను మోసం చేశారని మంత్రి ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. పేదలు పది కాలాల పాటు ఉండాల్సిన ఇళ్ల విషయం లో అవినీతికి పాల్పడటం చాలా నీచమైన చర్య అని, దోపిడీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి గృహ నిర్మాణ పథకాన్ని అభాసుపాలు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో ఈ జిల్లాలో పేదల గృహ నిర్మా ణంలో అవకతవకలు జరిగాయని, జిల్లాలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేల సూచనల మేరకు ఇళ్ల నిర్మాణాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేసినట్లు చెప్పారు. ఈ ఎంక్వయిరీలో అక్రమాలు జరిగినట్లు గుర్తించామని చెప్పారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో కోట్లాది రూపాయ ల దోచుకున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణాలను నాసిరకంగా నిర్మించి, నిరుపేదలు, అమాయకులైన గిరిజనులను మోసం చేసి దోచుకు న్న కాంట్రాక్టర్లు, గత ప్రభుత్వ నాయకులపై క్రిమినల్ కేసులు పెట్టి చట్ట ప్రకారం చర్య లు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ యాక్ట్ ప్రకారం దోచుకున్న డబ్బును తిరిగి రికవరీ చేసి పేదలకు నాణ్యత గల ఇల్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపా రు. నిరుపేదలైన అమాయకులను దోచుకోవడం చాలా దారుణం... దౌర్భాగ్యం.. ఇంత కంటే నీచమైనది ఏదీ లేదని మండిపడ్డారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనపు సహాయాన్ని మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల ఇళ్ల నిర్మాణాలు అర్హత ఉన్న పేదలందరికీ నిర్మించి ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.

వేలిముద్రలు వేసుకుని దోచుకున్నారు: సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ ఇల్లు నిర్మించకుండానే అమాయకులైన గిరిజనుల నుంచి వేలిముద్రలు వేసుకుని డబ్బులు దోచుకున్నారని తెలిపారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లను, గత ప్రభుత్వ నాయకులను హౌసింగ్ కాలనీల ముందు దోషులుగా నిలబెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, మంత్రిని కోరారు.

# నాటక రంగంలో కందుకూరి పురస్కారాలు

- ఏప్రిల్ 7 లోగా దరఖాస్తులు పంపాలి
- 16న పురస్కారాలు ప్రదానం చేస్తాం
- త్వరలోనే నంది నాటకోత్సవాలు నిర్వహణ
- పర్యాటక, సాంస్కృతిక మంత్రి కందుల దుర్గేష్



అమరావతి(చైతన్యరథం): సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతి సందర్భంగా తెలుగు నాటక రంగ దినోత్సవం పురస్కరించుకొని కళాకారులకు కందుకూరి ప్రతిష్టాత్మక, విశిష్ట పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరి అవార్డుల అంశాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ నేపథ్యంలో సంబంధిత పురస్కారాలను కళాకారులకు అందించేలా పునరుద్ధరించామని గుర్తుచేశారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. నాటక రంగం లో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారం, జిల్లా స్థాయిలో కందుకూరి విశిష్ట పురస్కారాలు ప్రదానం చేయనున్నామన్నారు. ఈ నేపథ్యంలో కందుకూరి పురస్కారాలకు అర్హులైన రచయితలు, దర్శకులు, కళాకారులు, సాంకేతిక నిపుణులు ఏప్రిల్ 7(సోమవారం) లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించా రు. గతంలో జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న వారు రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖా స్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించబోమన్నారు. దరఖాస్తులను విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో ఎన్న ఎన్టీఆర్ పరిపాలన భవనం నాలుగో అంతస్థులో నేరుగా అందజేయవచ్చన్నారు.

దరఖాస్తు ఫారాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీ. ఇన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. కందు కూరి పురస్కారాల ప్రదానోత్స వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత ప్రభు త్వంలో కళలు, నాటక రంగాలని పట్టించుకోలేదని గుర్తుచేశారు. ఈ క్రమంలో కను మరుగైన కళలను, చేయూ తకు నోచుకోని కళాకారులకు అండగా నిలిచి నాటక రంగాని కి పునరుజ్జీవం తెస్తామన్నారు. ఇప్పటికే ఉగాది పురస్కారాలను ప్రదానం చేసినట్లు గుర్తుచేశా రు. అంతేగాక త్వరలోనే నంది నాటకోత్సవాల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసి ప్రకటన చేస్తామన్నారు.

భూత, భవిష్యత్, వర్తమానాల కు వారధిగా నిలిచే ఏకైక కళారూపం నాటకమని, ఒకప్పుడు సమాజాన్ని చైతన్యపరి చిన గొప్ప సాధనమని అలాంటి కళలను, కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పు డూ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇటీవల తాను ప్రదర్శించిన బాలచంద్రుడి ఏకాపాత్రాభినయ పాత్రను గుర్తుచేసుకున్నారు.

# అమరావతి చిత్రకళా ప్రదర్శన ప్రారంభం

**- ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు**
**- పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, పొడపాటి తేజస్వి**
**- 600 మందికిపైగా కళాకారులతో కొత్త అనుభూతి**

రాజమండ్రి (చైతన్యరథం): నగరంలోని సెంట్రల్ జైలు రోడ్డులో అమరావతి చిత్రకళ వీధి పేరుతో రాష్ట్రస్థాయి చిత్ర కళా ప్రదర్శన శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఏపీ సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి ప్రారంభించారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన 600 మందికిపైగా కళాకారులు కళలను ప్రదర్శిస్తున్నారు. వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుతు న్న ఈ కళాకారులను సాహితీప్రియులు తరలివచ్చి ప్రోత్సహిస్తున్నారు. అందమైన చిత్ర కళలు, సృజనాత్మకతతో నిండిన ఈ వీధి ప్రజలకు ఒక కొత్త అనుభూతిని కలిగిస్తోంది. కళా శైలిని ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నంగా ఈ వేడుక మారింది.





# 38 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం

*అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీ కొనసాగుతోంది. తాజాగా 38 మార్కెట్ కమిటీలకు చైర్మన్లను కూటమి ప్రభుత్వం నియమించింది. వాటిలో 31 టీడీపీ, 6 జనసేన, ఒకటి బీజేపీకి ఇచ్చారు. మిగిలిన మార్కెట్ కమిటీలకు త్వరలోనే చైర్మన్లను ప్రకటించనున్నారు. ఇంతకుముందు 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్లను ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. వాటిల్లో 37 టీడీపీ, 8 జనసేన, 2 బీజేపీకి కేటాయించారు.*

| S No | Constituency | AMC | Name of the Chairman | Party |
|---|---|---|---|---|
| 1 | Tuni | Tuni | Ankamreddy Satya Venkata Suryanarayana (Ramesh) | TDP |
| 2 | Raptadu | Raptadu | B.Sudhakar Chowdary | TDP |
| 3 | Prathipad | Prathipad | Baddi Mani | TDP |
| 4 | Pedana | Pedana | Bhimuni Anantalakshmi | JSP |
| 5 | Gudivada | Gudivada | Chatragadda Ravi Kumar | TDP |
| 6 | Nagari | Puttur | D.S.Ganesh | TDP |
| 7 | Darsi | Darsi | Daram Nagaveni | TDP |
| 8 | Payakaraopet (SC) | Payakaraopeta | Devara Satyanarayana | TDP |
| 9 | Gannavaram | Gannavaram | Garikapati Siva Shankar | JSP |
| 10 | Vemuru (SC) | Vemuru | Gottipati Jaya Venkata Purna Kumari | TDP |
| 11 | Parchur | Parchur | Gunji Venkatrao | TDP |
| 12 | Vinukonda | Ipur | Jarapala Ramulu Bai | TDP |
| 13 | Undi | Undi | Juttuga Nagaraju | JSP |
| 14 | Vizianagaram | Vizianagaram | Karrothu Venkata Narsingarao | TDP |
| 15 | Palacole | Palakole | Kodi Vijaya Bhaskar | TDP |
| 16 | Kothapeta | Alamuru | Kothapalli Venkatalakshmi | JSP |
| 17 | Chirala | Chirala | Kowtharapu Janardhana Rao | TDP |
| 18 | Bhimili | Bheemunipatnam | Kurimina Rama Swamy Naidu | JSP |
| 19 | Santhanuthalapadu (SC) | Maddipadu | Mannam Rajeswari | TDP |
| 20 | Repalle | Repalle | Mathi Anuradha | TDP |
| 21 | Vinukonda | Vinukonda | Meesala Murali Krishna | TDP |
| 22 | Narasaraopet | Rompicherla | Mondithoka Rani | TDP |
| 23 | Peddapuram | Peddapuram | Nune Manga Lakshmi | TDP |
| 24 | Repalle | Kuchinapudi | Ogiboyina Venkateswara Rao | TDP |
| 25 | Gajapathinagaram | Gajapathinagaram | P.V.V.Gopal Raju | TDP |
| 26 | Narasannapeta | Narasannapeta | Pagoti Uma Maheswari | TDP |
| 27 | Rajam | Rajam | Pogiri Krishnaveni | JSP |
| 28 | Giddalur | Cumbum | Punuru Bhupal Reddy | TDP |
| 29 | Jammalamadugu | Yerraguntla | Ramireddypalli Nagaraju | BJP |
| 30 | Tiruvuru (SC) | Tiruvuru | Regalla Lakshmi Anitha | TDP |
| 31 | Kamalapuram | Kamalapuram | Sirigireddy Raghavareddy | TDP |
| 32 | Narasannapeta | Jalumuru | Tarra Balaram | TDP |
| 33 | Addanki | Santamaguluru | Telaprolu Ramesh | TDP |
| 34 | Rayadurgam | Rayadurg | Undala Hanumantha Reddy | TDP |
| 35 | Mangalagiri | Duggirala | Unnam Jhansi Rani | TDP |
| 36 | Nandikotkur (SC) | Nandikotkur | Veeram Prasada Reddy | TDP |
| 37 | Gopalapuram (SC) | Gopalapuram | Yaddanapudi Brahma Raju | TDP |
| 38 | Kanigiri | Kanigiri | Yarava Ramadevi | TDP |

## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యం

**●ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



టెక్కలి (చైతన్యరథం): ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి కేంద్రంలో శుక్రవారం టెక్కలి నుంచి అమలాపురం, శ్రీకాకుళం, విశాఖపట్నం నూతనంగా 4 ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ కూటమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. నూతన బస్సుల ప్రారంభం ద్వారా పట్టణ ప్రజలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించగలరని మంత్రి అన్నారు. ఈ బస్సుల ద్వారా ముఖ్యమైన ప్రాంతాలకు మరింత విస్తృతమైన రవాణా సదుపాయాలు అందించడంతో ప్రయాణ ఖర్చును తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్‌లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): మహిళలు స్వయం ఉపాధి పొందే విధంగా ఎదగాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం మన్యం జిల్లా, కురుపాం మండలం, గొటివాడ పంచాయతీ, నేరేడువలస గ్రామంలో స్వార్డ్ సంస్థ డైరెక్టర్ బి. దయానంద్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్‌లు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పలువురి మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలకి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం మంచి శుభ పరిణామమని, ఈ కుట్టు మిషన్ల ద్వారా మహిళలకి కుటుంబ పనులతో పాటు, ఆర్థికంగా ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. స్వయం పొందే మహిళలకు సమాజంలో గౌరవం కూడా పెరుగుతుందని, ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన స్వార్డ్ సంస్థ వారికి అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. మహిళలు స్వయంగా ఉపాధి పొందే విధంగా స్వార్డ్ సంస్థ ద్వారా వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపీపీ రమణమూర్తి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుకేష్ చంద్ర పండా, సర్పంచ్, ఉప సర్పంచ్, స్వార్డ్ సంస్థ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట (చైతన్యరథం): లక్కవరపుకోట క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ" పెన్షన్స్, ఎలక్ట్రికల్ మరియు భూ సమస్యలు అలాగే 10 ఇతరితర వినతులు వచ్చాయని వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామన్నారు.అదే విధంగా నాడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో కొన్ని అమలు అవుతున్నాయని అలాగే మిగతా పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమము కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అర్హులైన వారందరికీ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలలో తాగునీటి సమస్య తలెత్తరాదు



పార్వతీపురం (చైతన్యరథం): గిరిజన ప్రాంతాలలో వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఛాంబరులో పీఎం జన్ మన్, గిరి ప్రాంతాల్లో వేసవిలో తాగునీటి సరఫరాపై ఆయా శాఖల అధికారులతో పీఓ సమీక్షించారు. పీఎం జన్ మన్ పథకం కింద మంజూరైన గృహాలను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. ముఖ్యంగా చివరి దశలో ఉన్న గృహాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని అన్నారు. ప్రభుత్వం బీసీ,ఎస్సిలకు రూ. 50,000/-లు, ఎస్టీలకు రూ. 75,000/-లు, పీవీటీజీలకు రూ. 1,00,000/-లు అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన సంగతిని లబ్ధిదారులకు అవగాహన కల్పించి, త్వరితగతిన నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే గృహ నిర్మాణాలు జరిగే ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆ దిశగా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని పీఓ స్పష్టం చేశారు. వేసవి కావడంతో గిరి ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య ఉండరాదని, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని, క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్, గృహనిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి.ధర్మచంద్రారెడ్డి, ఐటీడీఏ ఏపీఓ మురళీధర్, గృహ నిర్మాణ సంస్థ,గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక, ఉప కార్యనిర్వాహక, సహాయ ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**●విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం (చైతన్యరథం): ఎం.వి.పి కాలనీ సెక్టార్ 1లో వి.ఎం.ఆర్.డి.ఎకి చెందిన కళ్యాణ మండపం పునఃనిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలని చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కళ్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు సూచనల మేరకు స్థానికుల సౌకర్యార్థం కళ్యాణమండపం ఆధునీకరిస్తున్నామని చెప్పారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ఈ కళ్యాణ మండపం నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ వద్దని సూచించారు. ఏసీ సదుపాయం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని సూచించారు. ఈ నెలాఖరు నాటికల్లా అన్ని పనులను పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్ కోసం స్థలం కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేష్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ యూత్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): ఢిల్లీలో జరిగిన నేషనల్ యూత్ కాన్ఫరెన్స్‌లో విజయనగరం లోక్‌సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు విద్యార్థులను, యువతీ, యువకులను హృదయపూర్వకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన యువత తమ ప్రతిభ, నైపుణ్యం, మరియు సామాజిక సేవా దృక్పథంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... "మన తెలుగు యువత జాతీయ వేదికపై తమ సత్తా చాటడం ద్వారా ఆంధ్రప్రదేశ్ యొక్క ఖ్యాతిని మరింత పెంచారు. విద్య, సాంకేతికత, సామాజిక సేవల్లో వీరు చూపిన అసాధారణ ప్రతిభ రాష్ట్ర యువతకు స్ఫూర్తిదాయకం. ఈ తరం మన రాష్ట్ర భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే సామర్థ్యం కలిగి ఉంది," అని అన్నారు. నేషనల్ యూత్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కొందరు ప్రముఖ తెలుగు విద్యార్థులు మరియు యువతీ యువకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు."లాస్య తన రాజకీయ శాస్త్ర అవగాహనతో, అర్హకుల సౌమ్య తన ఇంజనీరింగ్ నైపుణ్యంతో, శివ కుమార్ సామాజిక సేవా దృక్పథంతో, శివానీ లహరి న్యాయ రంగంలో చూపిన ప్రావీణ్యతతో మన రాష్ట్ర యువతకు ఆదర్శంగా నిలిచారని, విజయనగరం నుండి పాల్గొన్న సౌమ్య మన ప్రాంత యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా తన ప్రతిభను చాటిందీ," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులు వివిధ రంగాలలో తమ నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. వారి కృషి, అంకితభావం, మరియు సామాజిక బాధ్యతను కలిశెట్టి అప్పలనాయుడు శ్లాఘించారు."ఈ యువత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా మారుతుందని నా నమ్మకం. వారి విజయాలు మన రాష్ట్రానికి, దేశానికి గొప్ప గౌరవాన్ని తెస్తాయి," అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు, వారి గురువులు, తల్లిదండ్రులు, మరియు సంబంధిత విద్యా సంస్థలకు కూడా అప్పలనాయుడు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యువతీ యువకులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రజల చెంతకే ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర బలిజిపేట మండలం గంగాడ గ్రామంలోని దళిత వాడకు వెళ్లి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కూర్చొని అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను తెలుసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా తాను అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నట్టు అక్కడ మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, నీటి సరఫరా విభాగం అధికారులతో అక్కడికక్కడే ఎమ్మెల్యే మాట్లాడి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.6లక్షలతో దళితవాడకు ఇంటింటి కుళాయిలు వేయాలని ఆయన ఆదేశించారు. అక్కడి స్మశాన వాటికకు రహదారి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రధాన వీధిలో రూ.50 లక్షలతో పక్కా రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామన్నారు. గ్రామంలోని ఎస్సీ వీధిలో 100 గృహాలు ఉన్నప్పటికీ నేటి వరకు పైపులు లేకుండా ఎలా నీటి సరఫరా చేశారని అధికారులపై మండిపడ్డారు. సత్వరమే ఆ వీధికి తాగునీటి సదుపాయం కల్పించాలని ఆయన నీటి సరఫరా విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్‌కు ఆదేశించారు. గ్రామంలోని సచివాలయ ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కావడంలేదని ప్రజలు తెలియజేసిన అంశంపై ఆయన ఎంపీడీవో నగేష్‌తో మాట్లాడి ఉద్యోగుల పనితీరు బాగోలేకపోతే చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం

**●గుండుగొలను వద్ద నిలిచిన వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఎన్.హెచ్.ఎ.ఐ, ఐడబ్ల్యూఏఐ అధికారులు**



భీమడోలు (చైతన్యరథం): ప్రభుత్వ శాఖల నడుమ కొరవడిన సమన్వయలోపంతో భీమడోలు మండలం గుండుగొలను వద్ద ఏలూరు కాలువపై అసంపూర్తిగా నిలిచిన వంతెన నిర్మాణ పనులు కొలిక్కి తీసుకువచ్చే దిశగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టి సారించారు. భీమడోలు మండలం గుండుగోలను వైపు వెళ్లే ప్రజలు వ్యతిరేక దిశలో జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తూ తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో గుండుగొలను వద్ద ఏలూరు కాలవపై వంతెన నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రూ.3.40 కోట్లు మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ అనంతరం నిర్మాణ పనుల బాధ్యతలు స్వీకరించిన గుత్తేదారు వంతెన నిర్మాణం ప్రారంభించారు. అయితే ఏలూరు కాలవపై అనుమతి తీసుకోకుండా, తమ శాఖ మార్గదర్శకాల మేరకు వంతెన నిర్మాణం చేపట్టనందున తక్షణం పనులు నిలిపివేయాలని ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఫలితంగా స్లాబ్ దశ వరకు చేరిన వంతెన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. దీంతో ప్రజలు వ్యతిరేక దిశలోనే జాతీయ రహదారి మీదుగా గుండుగొలను వైపు రాకపోకలు సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానిక ప్రజలు, నాయకులు సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఆయన ఇటీవల ఏలూరు శాంతినగర్‌లోని తన కార్యాలయంలో ఎన్.హెచ్.ఏ.ఐ, ఐడబ్ల్యూఏఐ అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వంతెన నిర్మాణ పనులు నిలిచిపోవడం వల్ల అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాలతో ఎన్.హెచ్.ఎ.ఐ టెక్నికల్ మేనేజర్ సాల్మన్ అన్నోవి, సైట్ ఇంజనీర్ సాయినాథ్, కన్స్ట్రక్టివ్ మేనేజర్ సోమేశ్, ఐడబ్ల్యూఎఐ విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ సురేష్ శర్మ, జూనియర్ ఇంజనీర్ ఆర్.లోకేష్, ఎంపీ మహేష్ కుమార్ ఓఎస్డి రాఘవులు, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి గుండుగొలను వెళ్లి ఏలూరు కాలువపై నిలిచిన వంతెన నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. వంతెన అసంపూర్తిగా ఉండటం వల్ల తాము పడుతున్న ఇబ్బందులను స్థానికులు అధికారులకు వివరించారు. ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాలతో ఇక్కడికి వచ్చిన తాము సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు బదులిచ్చారు. పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా ఢిల్లీలో ఉన్న ఎంపీ మహేష్ కుమార్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాను ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ ను స్వయంగా కలిసి వంతెన నిర్మాణానికి అనుమతి కోరుతానని ఫోన్లోనే అక్కడ ప్రజలకు ఎంపీ మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు. తాము చెప్పిందే తడువుగా సమస్య పరిష్కారానికి తన వంతు అవిశ్రాంత కృషి చేస్తున్న ఎంపీ మహేష్ కుమార్ కు స్థానిక ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## జగ్గంపేట నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

**●60 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న మల్లేపల్లి సుబ్బయ్యమ్మ పేట రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



కాకినాడ (చైతన్యరథం): జగ్గంపేట నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందిస్తున్న సహకారంతో మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మల్లేపల్లి నుండి సుబ్బయ్యమ్మపేట వెళ్లే కిలోమీటర్ రహదారికి 60 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్, జే ఇనారాయణ మూర్తిలను పనుల వివరాలను అడిగి తెలుసుకుని నాణ్యత ప్రమాణాలతో రోడ్డు వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజు, దిడ్డి చిన్న శ్రీను, శిలామంతుల వీరబాబు, తెలగ రెడ్డి భద్రరావు, సింగలూరి రామ్ దీప్ గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంజలి మృతి బాధాకరం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఫార్మశీ విద్యార్థిని అంజలి మృతి బాధాకరమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద అంజలి తల్లిదండ్రులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అంజలి సంఘటన తర్వాత తాను ఆసుపత్రికి వెళ్ళి వైద్యులను ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నానని, ఆమె కోలుకోవాలని దేవుడ్ని ప్రార్థించేవాడినని చెప్పారు. తలిదండ్రులకు ఆమె లేని లోటు ఎవరూ తీర్చలేనిదని, వారికి తాను పూర్తిగా అండగా ఉంటానని ఇచ్చారు. వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు వ్యక్తిగతం తమ ట్రస్టు ద్వారా రూ.2 లక్షలు సాయం ప్రకటించారు. ప్రభుత్వం నుంచి రావాలసిన సాయం వస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే తాను హోం మంత్రి అనిత దృష్టికి తీసుకు వెళ్లానని, ఆమె విచారం వ్యక్తం చేసి వెంటనే మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడారని వారు ఈ అంశాన్ని సీఎం చంద్రబాబుకు చెప్పి ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. ఈ కేసు విషయంలో పోలీసులు చాలా పారదర్శకంగా పని చేస్తున్నారని, అంజలి మృతికి కారణమైన వ్యక్తిని ఇంటారాగేషన్ చేయడానికి కస్టడీకి అడుగు తున్నారని చెప్పారు. ఆసుపత్రిలో సీసీ పుటేజీని ఐవీఆర్ ద్వారా తీసుకుని పోలీసులు పరిశీలిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని క్షుణ్ణంగా చూస్తోందని ఆయన చెప్పారు. అంజలి మృతికి కారణమైన వ్యక్తికి శిక్ష పడేలా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అంంజలి రూమ్మేట్స్ ను కూడా ఒక్కొక్కరిని పిలిచి వివరాలు సేకరిస్తున్నారని ఆయన తెలిపారు. అంజలి సామాజిక వర్గానికి చెందిన జనసేన రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ, పెరికి కుల కార్పొరేషన్ చైర్మన్ కూడా దగ్గరే ఉండి ఆ కుటుంబానికి న్యాయం జరిగేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చింతమనేని ప్రభాకర్




దెందులూరు (చైతన్యరథం) : కూటమి ప్రభుత్వం అన్ని విధాల రైతుల సంక్షేమానికి అండగా ఉంటుందని, రబీ సీజన్లో ఏలూరు జిల్లాలోనే తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రైతులు పండించే ధాన్యానికి కనీస గిట్టుబాటు ధర లేక ఆర్బికేల ద్వారా సేకరించిన ధాన్యానికి తిరిగి రైతులకు ఎప్పుడు డబ్బులు పడతాయో తెలియక రైతులు ఆందోళన చెందే వారిని, జగన్ ప్రభుత్వం పోతూ పోతూ రాష్ట్రంలోని రైతులను నిండా ముంచేయాలనే దురుద్దేశంతో ధాన్యాన్ని సేకరించి దాదాపు రూ.864 కోట్ల రూపాయల బకాయిలు పెట్టి ఇంటికి వెళ్లిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలబడటమే లక్ష్యంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం జగన్ ఎగ్గొట్టిన రూ.864 కోట్ల రూపాయల బకాయిలను సైతం సత్వరమే మంజూరు చేయించి ఇవ్వడమే కాకుండా, ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలకే లోపే రైతులకు ధాన్యం బకాయిలు సైతం నేరుగా వాళ్ళ వారివారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని దీని ద్వారా మరోసారి రుజువైందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు హబీబ్ భాషా మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే రైతులకు గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రూ.864 కోట్ల రూపాయల చెల్లింపులో కీలక కీలక పాత్ర దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పోషించారని తెలిపారు. తాను ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖ ఉప సంచాలకులుగా వచ్చినప్పుడు రైతులకు ధాన్యం బకాయిలు ఎంత ఉంది అని దెందులూరు ఎమ్మెల్యే ప్రశ్నించగా తాను జిల్లా నివేదిక చెప్పబోయానని, అయితే కేవలం జిల్లా మాత్రమే కాదని, అసలు రాష్ట్రంలో ఎంతమంది రైతులు ఈ విధంగా బకాయిలు రాక ఇబ్బందులు పడుతున్నారంటూ ఆ గణాంకాలు నివేదికలు అడిగి తెలుసుకున్నారని అన్నారు. ఈ అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ తో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చేయడంలో చింతమనేని ప్రభాకర్ ఎంతో కృషి చేశారని ఉపసంచాలకులు హబీబ్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, కమ్మ శివరామ కృష్ణ, వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు వై సుబ్బారావు, మండల రెవెన్యూ అధికారి భ్రమరాంబ, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు సహా పలువురు కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని మరో పదిహేనేళ్లు ఆశీర్వదించండి

**●అన్నదాతను, వ్యవసాయాన్ని పట్టించుకోలేని జగన్‌ను తరిమికొట్టండి : మంత్రి రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో మంచి పాలన అందిస్తున్న కుటమి ప్రభుత్వానికి మరో పదిహేనేళ్లు కొనసాగేలా అన్నదాతలు అండగా నిలవాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం పూలపల్లిలో కోటి ఆరు లక్షలతో జున్నూరు పంట కాలువ వెంబడి నిర్మించనున్న రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... జగన్ గత ఐదేళ్లు పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంతో పాటు అన్నదాతలను పట్టించుకోలేదని, వ్యవసాయాన్ని గాలికి వదిలేసాడు అన్నారు. అటువంటి జగన్‌కు రాష్ట్ర ప్రజల బుద్ధి చెప్పారని భవిష్యత్తులోను మళ్లీ అధికారంలోకి రాకుండా బెంగళూరు తరిమికొట్టాలన్నారు. గత 2014 ..19 టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడంతో పాటు ప్రజలను ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కించారని ఆ తరువాత దురదృష్టవశాత్తు వైసీపీ అధికారంలోకి రావడంతో ఒక్కసారిగా కిందకు దింపేసింది అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వైకుంఠపాళీ వలె చంద్రబాబు నిచ్చిన ఎక్కించి పైకి తీసుకువెళ్లగా జగన్ పాము కాటు వేసి కిందకు దింపేశారని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో జిన్నూరు ఛానల్ రహదారి నిర్మాణం చేపట్టింది తానే నన్నారు. వైసీపీ ఐదేళ్లలో రోడ్డుకు రాయి కూడా వేయలేదన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో అన్నదాతకు, మేలు ఈ రోడ్డు వేస్తున్నామని గత ప్రభుత్వానికి, ప్రజా ప్రభుత్వానికి తేడా తెలుసుకోవాలని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏ.ఏం సీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లలో కొత్త విధానం



ఆస్తుల రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విధానం అమల్లోకి వచ్చింది. రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన విధానం అందుబాటులోకి తెచ్చింది. అందులో భాగంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తోంది. సబ్‌రిజిస్ట్రార్ల కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తున్నారు. ఈ విధానం ప్రకారం ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం పనిదినాల్లో ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల మధ్యలో స్లాట్‌ను బుక్ చేసుకోవచ్చు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి.. ఆ సమయంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి. దీంతో రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ప్రజలకు గంటల తరబడి నిరీక్షించే ఇబ్బందులు తప్పుతాయని అధికారులు చెప్తున్నారు. ప్రస్తుతం కొన్నిచోట్ల పైలెట్ ప్రాజెక్టుగా ఈ విధానం అమలు చేస్తుండగా.. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లోనూ స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభించే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది.

**రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో స్లాట్ బుకింగ్ విధానం**

మరోవైపు ప్రజలు ఎక్కువసేపు రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా .. తక్కువ సమయంలో వేగంగా, సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఈ విధానం అమల్లోకి తెచ్చారు. స్థిరాస్తుల క్రయ విక్రయాలతో పాటుగా వివాహ రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీల కోసం పబ్లిక్ డేటా ఎంట్రీ సిస్టమ్ ద్వారా ఏపీ రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌లోకి తొలుత వెళ్లాలి. రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయాలనుకున్న తమ ఆస్తులు, ఇతర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత డాక్యుమెంటు తయారీని పూర్తి చేయాలి. ఇది పూర్తి కాగానే దరఖాస్తు ఐడీ వస్తుంది. దరఖాస్తు ఐడీ వచ్చిన అనంతరం స్టాంపు డ్యూటీ, ఇతర ఫీజులు చెల్లించాలి. అనంతరం రిజిస్ట్రేషన్ కోసం తమకు అనువైన సమయాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. సమయాన్ని ఎంపిక చేసుకుని స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి.. క్యూఆర్ కోడ్‌తో కూడిన యూనిట్ డిజిటల్ టోకెన్ వస్తుంది. ఈ యూనిట్ డిజిటల్ టోకెన్‌లో ఇచ్చిన అపాయింట్‌మెంట్ ప్రకారం.. ఆ సమయానికి రిజిస్ట్రార్ ఆఫీసుకు చేరుకుని రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అయితే పని రోజుల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య మాత్రమే స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. ముందస్తు స్లాట్ బుకింగ్ కోసం ఎలాంటి ఫీజు వసూలు చేయరు. అయితే స్లాట్ బుకింగ్ చేసుకుని ఆ తర్వాత రద్దు చేసుకుంటే రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే స్లాట్ బుకింగ్ చేసుకున్న సమయాన్ని.. వాయిదా వేసుకుంటే రూ.200 చెల్లించాల్సి ఉంటుందని అధికారులు చెప్తున్నారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా ప్రజలకు వేగంగా రిజిస్ట్రేషన్ సేవలు అందటంతో పాటుగా.. దళారుల ప్రభావం కూడా తగ్గుతుందంటున్నారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు ఉద్యోగుల మృతి... దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి

బాపట్ల (చైతన్యరథం): కొల్లూరు మండలంలో విషాదం నెలకొంది. విద్యుత్ షాక్ కొట్టడంతో విద్యుత్ శాఖకు చెందిన ఇద్దరు ఉద్యోగులు మృతి చెందారు. ఈపూరులో గురువారం అర్ధరాత్రి ఈదురు గాలులు, వర్షానికి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. వాటిని సరి చేసేందుకు దోనేపూడి పిఎల్‌డి శంకర్, అనంతవరం జెఎల్‌మ్ మహేష్ వెళ్లారు. 33 కేవీ లైన్ ఎల్‌సి తీసుకుని పనిచేస్తుండగా ఇండక్షన్ వచ్చి ఇద్దరు ఉద్యోగులు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం కోసం మృతదేహాలను తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి..**



బాపట్ల జిల్లా విద్యుత్ శాఖ సిబ్బంది మృతిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి చెందారు. ఈ సందర్భంగా శుక్రవారం అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా సిబ్బంది చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. విద్యుదాఘాతం ఘటనపై దర్యాప్తుకు ఆదేశించారు. ఎల్‌సీ తీసుకునే విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

## ముస్లింలకు జగన్‌రెడ్డి దోకా : మన్నవ మోహనకృష్ణ

**◆వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ డబుల్ గేమ్... లోక్‌సభలో వ్యతిరేకంగా... రాజ్యసభలో అనుకూలంగా ఓటింగ్**



గుంటూరు (చైతన్యరథం): "వైసీపీ ఎప్పుడు ఏ పని చేసినా దానిలో నిజాయితీ, నిబద్ధత రెండూ ఉండవు. ఇప్పుడు వక్ఫ్ పేరుతో వైసీపీ చేస్తున్న రాజకీయాలు కూడా అటువంటివే. పార్లమెంట్ సాక్షిగా ముస్లింలకు వైసీపీ నేత జగన్మోహన్‌రెడ్డి మరోసారి దోకా ఇచ్చారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు నిన్నటి వరకు కబుర్లు చెప్పిన వైసీపీ నేతలు... ఇప్పుడు మద్దతుగా రాజ్యసభలో కేంద్రానికి అనుకూలంగా వైసీపీ ఎంపీలు ఓటు వేశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ డబుల్ స్టాండ్ ప్రదర్శించడంతో... ముస్లిం సమాజంపై వైసీపీ మోసపూరిత విధానం బయటపడింది." అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మాట తప్పడం మడమ తిప్పడం జగన్ పేటెంట్. ఇది జగమెరిగిన సత్యం. పార్లమెంట్ సాక్షిగా ముస్లింలకు జగన్ ద్రోహం చేశాడు. ముస్లిం సమాజానికి సంబంధించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ పార్లమెంట్ సాక్షిగా డబుల్ గేమ్ ఆడింది. ఈ విషయం పార్లమెంట్ సాక్షిగా మరోసారి బట్టబయలైంది. ముస్లింల ఓట్లు ఎక్కడ పోతాయే అనే భయంతో లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుకి వైసీపీ వ్యతిరేకం అని తన ఎంపీల చేత చెప్పించిన జగన్... రాజ్యసభకు వచ్చేసరికి అనుకూలంగా ఓటు వేయించారు. ఓటింగ్ అయిపోయిన తర్వాత పార్టీ నుంచి విప్ జారీ చేయించారు. పార్లమెంట్ చరిత్రలో ఇప్పటివరకు ఓటింగ్ అయిన తర్వాత విప్ జారీ చేసిన సంఘటనలు గానీ, జారీ చేసిన పార్టీలు గానీ లేవు. జగన్ సూచనలతో రాజ్యసభలో వైసీపీ ఎంపీలు వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఓటు వేశారు. ఎన్డీయే ప్రభుత్వానికి లోక్ సభలో పూర్తి మెజారిటీ ఉంది. జగన్ ఏ స్టాండ్ తీసుకున్నాడో ఆ స్టాండ్‌కి రాజ్యసభలో కట్టుబడి ఉండాలి. కానీ ఇక్కడ ఆయన కప్పదాటు వ్యవహారం చేశాడు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైసీపీ స్టాండ్ ఏంటి అనేది స్పష్టంగా చెప్పే ధైర్యం కూడా చేయలేదు. లోక్‌సభలో విప్ జారీ చేసి... రాజ్యసభలో ఎందుకు వదిలేశారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. ఇది ముస్లింలను మళ్లీ మోసం చేయడం కాదా? ఇది వెన్నుపోటు రాజకీయం కాదా? ముస్లింల విషయంలో ఇంతటి మోసానికి తెగబడిన వైసీపీని ముస్లిం సమాజం క్షమించదు.' అని మోహనకృష్ణ పేర్కొన్నారు.

## గుడి, మసీద్‌లకు ఇబ్బంది లేకుండా రహదారి అలైన్ మెంట్ మార్చండి : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర రూపురేఖలు మారిపోయేలా నిర్మిస్తున్న ప్రధాన రహదారులు ఏపీ అభివృద్ధికి బాటలు వేయనున్నాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అదే సమయంలో రహదారి నిర్మాణం వల్ల ఎవరికీ ఎలాంటి నష్టం కలగకూడదన్నారు. రహదారి నిర్మాణ అలైన్‌మెంట్‌తో ఏర్పడిన పలు సమస్యల పరిష్కారంపై మాజీమంత్రి ప్రత్తిపాటి జాతీయరహదారి విభాగం అధికారులతో శుక్రవారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఆంధ్రా, తెలంగాణను అనుసంధానిస్తూ నిజాంపట్నం ఓడరేవు-పిడుగురాళ్ల హైవే పనుల్లో చిన్నచిన్న మార్పులు చేయడం ద్వారా నియోజకవర్గంలోని బొప్పూడి గ్రామస్తుల మనోభావాలను కాపాడినట్టు అవుతుందని ప్రత్తిపాటి నేషనల్ హైవే అధికారులకు తెలియచేశారు. నిజాంపట్నం ఓడరేవు జాతీయ రహదారి అలైన్ మెంట్, చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి గ్రామ గుడి, మసీదులు తొలగించేలా ఉన్నందున గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారానికి రహదారి అలైన్ మెంట్ మార్పు ఒక్కటే పరిష్కారమని, అధికారులు గ్రామస్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రత్తిపాటి సూచించారు. అదేవిధంగా కోమటినేనివారిపాలెం-గంగన్నపాలెం గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు తీర్చే ఓవర్ హెడ్ ట్యాంక్, సమీపంలోని గుడి తొలగించకుండా రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ఆయా గ్రామాల ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా పనిచేయడం ఎవరికీ మంచిదికాదన్నారు. గతప్రభుత్వం గ్రామస్తుల అభిప్రాయాలు.. సమస్యల్ని పట్టించుకోలేదని, దానివల్లవారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు.

**ప్రజలకు ఇబ్బంది లేకుండానే రహదారి నిర్మాణం : పీడీ సంజీవరాయుడు**

ప్రజలకు ఇబ్బంది లేకుండానే రహదారి నిర్మాణం చేపడతామని, ఎక్కడా ఎలాంటి సమస్యలు రానివ్వమని, పీడీ సంజీవరాయుడు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి తెలియచేశారు. బొప్పూడి సమీపంలోని గుడి, మసీద్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారి నిర్మిస్తామని పీడీ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పీడీ ప్రకటనపై ఆయాగ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ఎదుటే హర్షం వ్యక్తం చేశారు.

**గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న వ్యక్తి మా సమస్య కూడా వినలేదు : బొప్పూడి గ్రామస్తులు**

జాతీయ రహదారి నిర్మాణం వల్ల తమ గ్రామంలోని గుడి, మసీద్ లేకుండా పోతాయనే ఆందోళనతో, తమ సమస్యను గతప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన వారి దృష్టికి తీసుకెళ్లడానికి తాముచేసిన ప్రయత్నాలు ఫలించలేదని బొప్పూడి గ్రామస్తులు తెలిపారు. ఆనాడు తమసమస్య వినడానికి కూడా అప్పటి మంత్రి ఇష్టపడలేదని, ఎన్నిసార్లు ఆమెను కలవడానికి వచ్చినా తమకు నిరాశే ఎదురైందని వారు ప్రతిపాటి ఎదుట వాపోయారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో సమస్యకు పరిష్కారం లభించడం తమకు ఎనలేని సంతోషాన్ని ఇచ్చిందని బొప్పూడి గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జవ్వాజి మధన్ మోహన్, అంబటి సొంబాబు, అమీర్ జాన్, సర్పంచ్ రమేష్, గుంటూ హరిబాబు, గుంటూ కోటేశ్వరరావు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 28.97 లక్షల మద్యం ధ్వంసం చేసిన పోలీసులు





కృష్ణా (చైతన్యరథం): జిల్లాలోని వేర్వేరు పోలీస్ స్టేషన్లలో 2013 ఏప్రిల్ నుంచి 2025 ఫిబ్రవరి మధ్య కాలంలో సీజ్ చేసిన మద్యం బాటిల్స్, నాటు సారాను అధికారులు ధ్వంసం చేశారు. మచిలీపట్నంలోని ఎస్పీ ఆఫీస్ ఆవరణలో వేలాది లిక్కర్ బాటిల్స్ వరుసగా పేర్చి రోడ్డు రోలర్‌తో తొక్కించారు. ఈ మద్యం విలువ రూ.28.97లక్షలగా తేల్చారు. అలాగే.. పట్టుబడిన 685 లీటర్ల నాటుసారాను పోలీసు అధికారులు కాల్వలో పారబోశారు. ఇక.. అక్రమ మద్యం అమ్మకాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు కృష్ణా జిల్లా ఎస్పీ గంగధరరావు.

# పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయండి

**- పనులు చేయని కాంట్రాక్టర్లను తొలగించి కొత్త వారిని నియమించండి.**

**విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించండి.**

**- రాష్ట గృహ నిర్మాణ శాఖ సమీక్షా సమావేశం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



కోవూరు, (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలోని గృహ నిర్మాణ సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకున్న 869 మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన 2 కోట్ల 84 లక్షల 90 వేల రూపాయిల బకాయిలు త్వరగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కోవూరు నియోజకవర్గంలో 2,502 ఇళ్ళు నిర్మించేందుకు అగ్రిమెంట్ చేసుకున్న30 మంది కాంట్రాక్టర్లు ఐదేళ్లలో కేవలం 640 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారన్నారు.

సకాలంలో పనులు చేయని పాత కాంట్రాక్టర్లను తొలగించి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా మిగిలిన 1,862 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందివ్వాలన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన 2.0 పథకంలో భాగంగా 8,900 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బిసీలు అధిక సంఖ్యలో వున్న కోవూరు నియోజకవర్గానికి అదనంగా మరో 10 వేల ఇళ్ళను మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మంత్రి పార్ధసారధి గారిని కోరారు.

డెల్టా ఏరియా కావడంతో చాలా చోట్ల ప్రభుత్వ స్థలాల కొరత వుందని అటువంటి ప్రాంతాలలో ప్రైవేట్ భూమి కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు యివ్వాలని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కాలనీలలో రోడ్లు, విద్యుత్ మరియు తాగునీటి సదుపాయాలు కల్పించాలన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచనతో స్పందించిన మంత్రి పార్ధసారధి ౭ ప్రభుత్వ గృహ సముదాయాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఉదయగిరి, కావలి, సర్వేపల్లి ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో పాటు జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్ల పంపిణీ

**పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): కాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ సబ్సిడీ ద్వారా పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అప్పుడు ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిత్యం రైతులు కోసం రైతుల అభివృద్ధి కోసం పాటుపడే నాయకుడన్నారు. ప్రతి రైతుకు వ్యవసాయ ఖర్చు తగ్గే విధంగా వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.



## మెట్ట ప్రజలను పట్టించుకోండి

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విన్నపం**


వింజమూరు, (చైతన్యరథం): నెల్లూరు జిల్లాలో వెనకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి గృహ నిర్మాణంలో అధిక ప్రాధాన్యతనిస్తూ, గృహాలను మంజూరు చేయాలని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం నెల్లూరులోని జడ్పీ సమావేశ మందిరంలో గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 9400, గృహాలు నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. గృహ నిర్మాణాల కోసం ఆడపడుచులు ఎదురు చూస్తున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన లబ్ధిదారులు నష్టపోయారని తెలిపారు. గొప్పలు చెప్పుకున్నారు తప్ప చేసింది శూన్యం అన్నారు. తాతల నాటి పురాతన ఇళ్లు పూరి గుడిసెల్లో అత్యంత దీనస్థితిలో నివాసాలు ఉంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అటువంటి కుటుంబాలు నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నాయని వారందరినీ ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గృహాలు మంజూరైనప్పటికీ, పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేయనందున నిర్మాణాలు జరుపుకోలేక, క్షేత్రస్థాయిలోనే ఆగిపోతున్నాయి అన్నారు. కనుక జిల్లా అధికారులు రెవిన్యూ ద్వారా పొజిషన్ సర్టిఫికెట్లు అందేలా చూడాలని తెలిపారు. పి ఎం ఏ వై 2 లోని నిబంధనలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో పూర్తయిన ఇంటి లబ్ధిదారుల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు నూతనంగా పెంచిన మొత్తాలను వర్తింప చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.



## దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నాగవేణి

**అభినందించిన డాక్టర్ లక్ష్మి**

దర్శి, (చెతన్యరథం): దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాపు సామాజిక వర్గానికి చెందిన దారం సుబ్బారావు సతీమణి దర్శి మున్సిపల్ టీడీపీ మహిళా 19వ వార్డ్ కౌన్సిలర్ గా పనిచేస్తున్న దారం నాగవేణి నియమితులయ్యారు. ఈ మేరకు నాగవేణి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకి, సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు గారికి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇతర నాయకులు తన శ్రేయోభిలాషులందరికీ పేరుపేరునా నాగవేణి కృతజ్ఞతలు తెలిపారు.



## నరసింహకు ఘన స్వాగతం

**కూటమి నేతల అభినందన వెల్లువ**







తిరుపతి, (చైతన్యరథం): అమరావతిలో యాదవ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జి.నరసింహ యాదవ్ శుక్రవారం ఉదయం తిరుపతికి రావడంతో ఆయనకు కూటమి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక బాలాజీ కాలనీలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, అండమాన్ నికోబార్ దీవుల అధ్యక్షులు మాణిక్యాలరావు యాదవ్, సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత, తిరుపతి ఇంచార్జ్ సుగుణమ్మ అభినందించారు. టౌన్ క్లబ్ కూడలిలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆతరువాత అక్కడి నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రకాశం రోడ్డు, కృష్ణాపురం ఠాణా, గాంధీ రోడ్డు, నాలుగళ్ళ మండపం, బండ్లవీధి, పెద్దకాపువీధి, తాతానగర్, తుడా ఆఫీసు మీదుగా కచ్ఛపి సమావేశ మందిరంకి చేరుకున్నారు. కచ్ఛపిలో యాదవ కుటుంబ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, టౌన్ క్లబ్ ఎన్టీఆర్ కోడలి నందు కట్టా జయరామ్ యాదవ్, ఊక విజయ్ కుమార్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సత్యవేడు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి హేమలత, తిరుపతి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగుణమ్మ, శ్రీధర్ వర్మ ఎస్పీ ఆఫీస్ దగ్గర కార్పొరేటర్ నరసింహాచారి, కృష్ణాపురం టానా జంక్షన్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు జేబీ శ్రీనివాస్ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, గాంధీ రోడ్డు పూలమఠం వద్ద, జనసేన పార్టీ కార్పొరేటర్ ఎస్కే బాబు, ఇతర కార్పొరేటర్‌లు ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. నాలుగు కాళ్ల మండపం దగ్గర పెద్దాపురం వీధి, యాదవ వీధి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు గాలం గుణశేఖర్, నాగేశ్వరరావు యాదవ్ స్వాగతించారు, బండ్ల వీధిలో పులిగోరు మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్వాగతం పలికారు. పెద్ద కాపు వీధి జంక్షన్ వద్ద హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్వాగతించారు. కృష్ణ యాదవ్ యశ్వంత్ రెడ్డి గంగమ్మ గుడి దగ్గర అన్న రామచంద్ర యాదవ్, అన్నా రామకృష్ణ యాదవ్, అన్న అనిత యాదవ్, శంకర్ యాదవుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, (చైతన్యరథం): ఒండ్లమూరు మండలం, పసుపుగల్లు గ్రామంలో శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ఈ కొనుగోలు కేంద్రాల లక్ష్యమని, వీటిని రైతులు సక్రమంగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. అయితే ఈ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. తూకాలలో మోసాలు, రైతులు పండించిన పంటలకు కొనుగోలు ధరలలో తేడాలు లేకుండా రైతులకు న్యాయం చేయాలని ఆమె స్పష్టం చేశారు. రైతు కొనుగోలు కేంద్రాలను నిర్వహించే నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా రైతులకు న్యాయం చేయాలని డాక్టర్ లక్ష్మి స్పష్టం చేశారు. రైతుల నుండి ఫిర్యాదులు అందితే, వెంటనే ఆ ఏజెన్సీని రద్దుచేసి మరో ఏజెన్సీకి అప్పగించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చన్నాయుడు, రైతుల అభ్యున్నతికి నిరంతరం పాటు పడుతున్నార న్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీలు, విజిలెన్స్ అధికారులు నిరంతరం రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, పసుపుగళ్లు టిడిపి నాయకులు వరగాని పౌలు, గ్రామపార్టీ అధ్యక్షులు పందుగుల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీఇందూరి పిచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొక్కెర నాగరాజు, లాయర్ రంగా గారు, అధ్యక్షులు మంచుమాటి శ్రీనివాసరావు, వివిద హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళుగా కూటమి పాలన

## త్వరలోనే గార్మెంట్స్ పరిశ్రమకు శంకుస్థాపన బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): అభివృద్ధి ఒకవైపు, మరోవైపు సంక్షేమం సమపాళ్ళలో అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవితమ్మ అన్నారు. పెనుకొండ మండలం నాగులూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మొదటగా జలజీవన్ మిషన్ పథకం కార్యక్రమంలో భాగంగా నాగులూరు గ్రామంలో నూతన బోరు వేయటానికి పూజ చేశారు. అనంతరం 1 కోటి 5 లక్షల రూపాయలతో పూర్తి చేసిన సీసీ రోడ్డు ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజలు కలలకు ప్రతిరూపంగా, వారి ఆశలు నేరవేర్చే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం అని మంత్రి సవిత అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ వస్తున్నామని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న గ్రామీణ రహదారులను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట కోసం రాష్ట్రంలో అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాటకు కట్టుబడి ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రతి సారి టిడిపి హయాంలోనే ఫించన్ పెంచడం జరిగింది. గతంలో ఎన్టీఆర్ మొదలుకొని ఇప్పుడు చంద్రబాబు నాయుడు వరకూ 200 నుండి 1000 నుండి 2000 వరకూ ఫించన్ ను పెంచిన ఘనత టిడిపికే దక్కుతుంది. 2వేల నుండి 3వేలు తీసుకుని రావడానికి ఐదేళ్ళు పట్టినప్పటికీ పూర్తిగా అమలు చేయలేక పోయారని తెలిపారు. 3 వేల నుండి 4వేలు పెంచడంతో పాటుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకూ 3 నెలలకు వెయ్యి వెయ్యి కలిపి 3 వేల రూపాయలు ఇచ్చి ఫింఛన్ పంపిణీలో చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేందేలా కూటమి ప్రభుత్వం పాలన సాగుతోందని మంత్రి తెలిపారు. త్వరలోనే పెనుకొండ ,రొద్దం పరిసర ప్రాంతాలలో మహిళలకు ఉపాధి కోసం గార్మెంట్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని పరిశ్రమ స్థాపన కోసం స్థల పరిశీలన కూడా జరుగుతోందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఏపీ సైన్స్ సిటీ సీఈఓగా కేశినేని

### టీడీపీ నేతల అభినందనలు

రాజంపేట, (చైతన్యరథం): ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజవర్గానికి చెందిన టీడీపీ యువనేత కేశినేని వెంకటేశ్వర్లుఏపీ సైన్స్ సిటీ సీఈఓగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది వెంకటేశ్వర్లుకు పదవి దక్కడం పట్ల రాజంపేట తెలుగు యువత నాయకులు మాజీ ఉమ్మడి కడప జిల్లా ఉపాధ్యక్షులు జి. అభినేత్ర హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకెళ్తే వెంకటేశ్వర్లు జిల్లా స్థాయి టీఎన్ఎస్ఎఫ్ తెలుగు యువనేతగా వివిధ స్థాయిలో పనిచేసి ఐటీ ప్రొఫెషన్ ని సైతం వదులుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు పార్టీలో గుర్తింపు కేశినేని వెంకటేశ్వర్లు ఏపీ సైన్స్ సిటీ సీఈఓగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సీబీఎన్ ట్రస్ట్ ఛైర్మన్ జి.అభినేత్ర మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.



## కనిగిరి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

### ఎఎంసీ ఛైర్మన్ యారవ దంపతులు

కనిగిరి, (చైతన్యరథం): నమ్మకంతో తన సతీమణి యారవ రమాదేవిని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎంపిక చేసిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి, నారా లోకేష్‌కి టీడీపీ నేత యారవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీర్వాదంతో కనిగిరి నియోజకవర్గం రైతులకు మంచి జరిగేలా, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి తన శాయ శక్తుల కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రతి ఆలోచన అభివృద్ధి వైపే అనేది మనందరికీ తెలుసని ఆ క్రమంలో ఆయన నమ్మిన బంటుగా వెన్నంటి ఉండి నియోజకవర్గ అభివృద్ధికి అంకితమవుతామని పేర్కొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి భారీగా చేరికలు

### సాదరంగా ఆహ్వానించిన తిప్పేస్వామి

మడకశిర, (చైతన్యరథం): మడకశిర మండలం, కోడిగేపల్లి మాజీ డీలర్ వెంకట రంగారెడ్డి మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి సమక్షంలో టీడీపీలోకి చేరారు. అమరాపురం పట్టణంలో నూతన మొబైల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు జడ్పిటిసి సభ్యులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



## చలివేంద్రాలు సద్వినియోగం కావాలి

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): పట్టణంలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాలను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ముందస్తుగా సాగర్ నీటి ద్వారా జలాశయాలు నింపడం, చెరువులు నింపడం వంటి చర్యలు పూర్తి చేయగలిగామన్నారు. మన నియోజకవర్గంలో కొన్ని గ్రామాలలో బోర్లు కొన్ని అడుగంటి తాగునీటి సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా అధిగమించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నామన్నారు. అవసరమైతే వాటర్ ట్యాంకులు ద్వారా కూడా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఇప్పటికీ మన జిల్లా కలెక్టర్ గారితో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మున్సిపల్, అధికారులతో రానున్న వేసవి లో తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఇందుకు అవసరమైతే ప్రభుత్వ నిధులు కూడా వెచ్చించి తాగునీటి సమస్యను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. దర్శి నియోజకవర్గంలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తతతో నీటి వృధా లేకుండా తాగునీటి అవసరాలు తీర్చుకోవాలని కోరారు. తాగునీటి అవసరాల కోసం వినియోగించే నీటిని ఇతర అవసరాలకు వాడొద్దని ఆమె కోరారు. దర్శి పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. మన కూటమి ప్రభుత్వంలో మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ గారు స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు మనమంతా కలిసికట్టుగా పనిచేయాలని ఆమె కోరారు. రాజకీయాలకతీతంగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి ద్వేయంగా మన మంచి ప్రభుత్వంలో మంచి కార్యక్రమాలను నిర్వహించుకుంటూ అభివృద్ధి వైపు పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నరపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, వార్డు కౌన్సిలర్లు , నియోజకవర్గంలోని వివిధ హెూదాలో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు, దర్శి పట్టణ నాయకులు దారం సుబ్బారావు, వాసు, మహిళలు మరియు క్లస్టర్ నారపుశెట్టి మధు, సంగా తిరుపతి రావు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జీలు మరియు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## జగన్ పాలనలో జాడ లేని అభ్భివృద్ధి

### సీఎం చంద్రబాబు చొరవతో ప్రగతి బాటలో ఏపీ : చేనేత జౌళి మంత్రి సవిత

రొద్దం, (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని మంత్రి సవిత తెలిపారు రొద్దం మండలంలోని నల్లూరు గ్రామంలో 2 కోట్ల 80 లక్షల రూపాయలతో నల్లూరు నుండి కల్లుకుంట గ్రామానికి వెళ్లే రహదారిలో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం డిఆర్ కొట్టాల గ్రామం నందు 1 కోటి 30 లక్షల రూపాయలతో డాక్టర్ కొట్టాల నుండి దొడగట్టకు వెళ్లే రహదారితో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందని ఒకపక్క సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు కూడా శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. 9 నెలల్లో రొద్దం మండలంలో 11 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీలు , బ్రిడ్జి ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అదేవిధంగా ఎం జె బి స్కూల్ నిర్మాణం కోసం 17.5 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు. 50 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ వైద్యశాలలో ఒక నూతన బిల్డింగ్ ప్రారంభించామని, అదేవిధంగా రైతులకు విద్యుత్ అందించాల ఉద్దేశంతో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో దొడగట్టలో సబ్ స్టేషన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు . పశువుల తొట్టిలను త్వరలోనే నిర్మాణం చేస్తామని, మండల వ్యాప్తంగా 44 గోకులం షెడ్ల నిర్మాణంపూర్తి చేశామని తెలిపారు. 3000 ఉన్న పెన్షన్ ని 4000 చేశామని, నూరు శాతం అంగవైకల్యం ఉన్న వారికి 5,,000 ఉన్న పెన్షన్ 15,000 రూపాయలు చేశామని, ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టామని, అన్న క్యాంటీన్లు ఓపెన్ చేసి పేదవాడి కడుపు నింపుతున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు. త్వరలోనే ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయబోతున్నామని , స్కూలు ప్రారంభం కాగానే తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి 15,000 రూపాయలు అందజేస్తామని ,రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయబోతున్నామని , మహిళలకు ఉచిత బస్సు కూడా అమలుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ముగిసిన బడ్జెట్ సమావేశాలు

## పార్లమెంట్ ఉభయసభలు నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. లోక్‌సభలో బడ్జెట్ సమావేశాలు ముగిశాయని, సభను నిరవధికంగా వాయిదా వేసినట్లు తొలుత స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. జనవరి 31 నుంచి శుక్రవారం వరకు జరిగిన సమావేశాల్లో మొత్తం 16 బిల్లులను ఆమోదించినట్లు ఆయన తెలిపారు. వక్ఫ్ సవరణ) బిల్లు- 2025తో సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ చేసిన విమర్శలపై శుక్రవారం సభలో దుమారం రేగింది. ఉదయం సభ ప్రారంభమైన వెంటనే ప్రజాస్వామ్యంపై సోనియా చేసిన వ్యాఖ్యలకుగానూ క్షమాపణ చెప్పాలని అధికారపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గందరగోళ పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో తొలుత సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభమైన వెంటనే స్పీకర్ ఓం బిర్లా బడ్జెట్ సమావేశాల ముగింపు ప్రసంగాన్ని చదివి వినిపించారు. సభను నిరవధికంగా వాయిదా వేసినట్లు



చెప్పారు. ఈ సమావేశాల్లో సభ ఉత్పాదకత 118 శాతం కంటే ఎక్కువ ఉందన్నారు. స్పీకర్ ప్రసంగ సమయంలోనూ ప్రతిపక్షనేతలు ఆందోళన కొనసాగించారు. ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని సభలో మాట్లాడనివ్వకుండా వివక్ష చూపించారంటూ నినాదాలు చేశారు. ఎలాంటి చర్చ చేపట్టకుండానే బలవంతంగా వక్ఫ్ బిల్లుకు ఆమోదం తెలిపారని విమర్శించారు. వివిధ శాఖలకు సంబంధించిన గ్రాంట్లు, ఆర్థిక బిల్లుకు కూడా లోక్‌సభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో బడ్జెట్ ప్రక్రియ ముగినట్లు సభాపతి ప్రకటించారు. మరోవైపు రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపూర్ రాష్ట్రానికి సంబంధించిన బడ్జెట్ కూడా క్లియర్ అయినట్లు తెలిపారు.

రాజ్యసభ కూడా..

లోక్‌సభ వాయిదా పడిన కొద్దిసేపటికే రాజ్యసభను కూడా నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. వక్ఫ్ సవరణ) బిల్లుతోపాటు పలు కీలక అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. సభ ఉత్పాదకత 119 శాతంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 3న (గురువారం) ఉదయం 11 గంటల నుంచి మరుసటి రోజు వేకువజామున 4.02 వరకు సభను నిర్వహించామని, రాజ్యసభ చరిత్రలోనే ఇంత సుదీర్ఘ సమయం సభ నడవడం ఇదే తొలిసారి అని ఆయన అన్నారు. ఇది దేశ ప్రజలకు గొప్ప సందేశాన్ని పంచుతుందన్న ఆయన.. పార్లమెంట్‌పై ప్రజలకు నమ్మకాన్ని పెంచుతుందని చెప్పారు.

# తిరోగమన దిశలో భారత్-కెనడా సంబంధాలు

**- ఆ దేశంలోని వేర్పాటువాదులు, తీవ్రవాదులే ఇందుకు కారణం**

**- లోక్‌సభలో విదేశాంగశాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్**

న్యూఢిల్లీ: భారత్-కెనడా మధ్య సంబంధాలు చెడిపోవడానికి ఆ దేశంలోని వేర్పాటువాదులు, తీవ్రవాదులే కారణమని కేంద్రం తెలిపింది. భారత్-కెనడా సంబంధాలు తిరోగమన దిశలో ఉన్నా యంది. లోక్‌సభలో రాతపూర్వకంగా అడిగిన ఓ ప్రశ్నకు సమాధా నంగా శుక్రవారం విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ విషయం వెల్లడించారు. కెనడాలో తీవ్రవాదులు, వేర్పాటువాదులకు స్వేచ్ఛను ఇవ్వడమే ఇరు దేశాల సంబంధాల తిరోగమనానికి కారణం. ఆ దేశం నుంచి కార్యకలాపాలు సాగించే భారత వ్యతిరేకులపై చర్యలు తీసుకోవాలని కేంద్రం పలుమార్లు కోరింది. భారత నాయకుల హత్యలను గొప్పగా చిత్రీకరించే వ్యక్తులు.. దౌత్యవేత్తలను బెదిరించే వారు.. ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేసే మూకలు... రెఫరెండం పేరిట భారత విభజనకు మద్దతు పలికే వేర్పాటువాదులను అడ్డుకోవాలని ఆ దేశాన్ని పలుమార్లు భారత్ కోరిందని మంత్రి తెలిపారు. అంతర్గత వ్యవహారాల్లో విదేశీ శక్తుల జోక్యం విషయంలోనూ కెనడా తీరు ఆందోళనకరంగానే ఉంది. నిరంతరం భారత అంతర్గత వ్యవహారాల్లో కలుగజేసుకుంటోంది. ఇది అక్రమ చొరబాట్లు, వ్యవస్థీకృత నేర కార్యక్రమాలకు వీలు కలిగించింది. భారత ప్రభుత్వంపై కెనడా చేసిన వ్యాఖ్యలను తిరస్కరిస్తున్నాం. పరస్పర గౌరవం, సున్నిత అంశాల ఆధారంగా కెనడాతో దౌత్య సంబంధాల పునరుద్ధరణకు భారత్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు.



ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ నాటి కెనడా ప్రధాని ట్రూడో ఆరోపించడంతో.. ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. భారత నిఘా సంస్థలకు ఎటువంటి ఆధారాలు చూపకుండానే కెనడా సర్కారు నిందలు మోపింది. ఈ ఆరోపణలను భారత్ ఖండిస్తూ వస్తోంది. ఇరు దేశాలు పరస్పరం దౌత్యవేత్తలను వెనక్కి పంపించాయి. ఇక తాజాగా కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. ఇందుకోసం భారత్ ఏఐ సాధనాలు కూడా వినియోగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. చైనా, వియత్నాం దేశాలు కూడా ఈ దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో ఇరు దేశాల మధ్య దూరం మరింత పెరిగింది. ఇలాఉంటే కెనడా వేదిక జరగనున్న జీ7 సమావేశానికి భారత్ హాజరవుతుందనే వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా నూతన ప్రధాని మార్క్ కార్నీ బేటీ అయ్యే అవకాశాలున్నాయి.

# కేరళ సీఎం విజయన్‌కు షాక్

***కుమార్తెను విచారించేందుకు కేంద్రం అనుమతి***



తిరువనంతపురం: కేరళలో అధికార పక్షం లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్)కు షాక్ తగిలింది. అవినీతి ఆరోపణలపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుమార్తె టీ వీణను విచారించేందుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటిల్ లిమిటెడ్ అక్రమ లావాదేవీల్లో ఆమె ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు రావడంతో కంపెనీల చట్టం ఉల్లంఘన కింద అభియోగాలు నమోదయ్యాయి. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్‌ఎఫ్ఐఓ) కొచ్చిన్‌లోని ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జిషీట్ సమర్పించిన నేపథ్యంలో ఈ అనుమతి లభించింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటిల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) నుంచి వీణ, ఆమె సంస్థ ఎక్స్ లాజిక్ సొల్యూషన్‌కు రూ.2.73 కోట్లు అందాయి. దానికి బదులుగా ఎలాంటి ఐటీ సేవలు అందించలేదు. రెండు సంస్థల మధ్య అధికారిక ఒప్పందం ఉన్నప్పటికీ.. అవి మోసపూరితంగా ఉన్నాయని ఎస్‌ఎఫ్ఐఓ తన అభియోగాల్లో పేర్కొంది. 2023 ఆగస్టులో ఆ అంశం వెలుగులోకి వచ్చింది. 2017 నుంచి 2020 మధ్యలో సీఎంఆర్ఎల్ నుంచి రూ.1.72 కోట్లు పొందినట్లు ఆ ఆరోపణల సారాంశం. ఆ నేపథ్యంలో పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని ఎస్‌ఎఫ్ఐఓకు కేంద్రం నుంచి ఆదేశాలు అందాయి. ఇదే కేసు విషయంలో వీణపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మనీ లాండరింగ్ కేసు నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. గతంలో సీఎం, ఆయన కుటుంబంపై బంగారం స్మగ్లింగ్ కేసులో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో అవి రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే.

# వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్, ఎంఐఎం

న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన వక్ఫ్ (సవరణ) బిల్లు-2025పై కాంగ్రెస్, ఎంఐఎం సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. ఈ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానంలో చేశారు. ఈ బిల్లులో నిబంధనలు ముస్లిం సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు. వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని, ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పిటిషన్లో పేర్కొన్నారు.

ఇలాఉంటే వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన నేపథ్యంలో కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌ల్లో పలు చోట్ల ముస్లింలు నిరసనలు తెలిపారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో వీదుల్లోకి వచ్చి ఆందోళనకు దిగారు. తమిళనాడులో సినీనటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో చెన్నై, కోయంబత్తూర్ వంటి ప్రధాన నగరాల్లో టీవీకే కార్యకర్తలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఇదిలా ఉండగా.. శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా చూసేందుకు ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. పారామిలటరీ బలగాలతో కలిసి శుక్రవారం జామియానగర్, జామియా మిలియా ఇస్లామియాతో పాటు నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. పలుచోట్ల పరిస్థితిని సమీక్షించేందుకు డ్రోన్లను సైతం రంగంలోకి దించారు.

# నీట్‌పై స్టాలిన్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

**- తమిళనాడును మినహాయించాలనే బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి**




చెన్నై: నీట్ పరీక్ష విషయంలో తమిళనాడుకు ఎదురుదెబ్బ తగిలింది. వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్ష నుంచి తమిళనాడు నుంచి మినహాయించాలని గత కొన్నేళ్లుగా ఆ రాష్ట్రం డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్రం. డీఎంకే ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ పరిణామాల వేళ తమిళనాడులో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమిళనాడు పంపిన నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని సీఎం స్టాలిన్ రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు. ఈ అంశంపై తమిళనాడు సర్కారు అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ.. నీట్ నుంచి మన రాష్ట్రాన్ని మినహాయించేందుకు కేంద్రం తిరస్కరిస్తోంది. ఇది దక్షిణాది రాష్ట్రాన్ని అవమానించడమే. కేంద్రం మన అభ్యర్థనను తిరస్కరించొచ్చు కానీ.. మన పోరాటాన్ని ఆపలేరు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తాం. న్యాయ నిపుణులను సంప్రదిసామని అసెంబ్లీలో స్టాలిన్ తెలిపారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు ఈ నెల 9న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. నీట్ పరీక్ష కారణంగా తమిళనాడులో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే అర్హత పరీక్ష నీట్ పరిధి నుంచి తమిళనాడును శాశ్వతంగా మినహాయించాలంటూ అక్కడి ప్రభుత్వం ఓ బిల్లును తీసుకొచ్చింది. దీని ప్రకారం.. 12వ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈ బిల్లును ఇప్పటికే 2021, 2022లో రెండుసార్లు తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. అనంతరం గవర్నర్‌కు పంపగా.. పలుమార్లు తిరస్కరణకు గురైంది. దీంతో బిల్లులో కొన్ని మార్పులు చేసి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించగా అక్కడ కూడా తిరస్కారానికి గురయింది. ఇప్పటికే హిందీ వివాదం, నియోజకవర్గాల డీలిమిటేషన్ వంటి అంశాలపై కేంద్రం, తమిళనాడు సర్కారు మధ్య వివాదం కొనసాగుతోంది. తాజాగా నీట్ బిల్లును రాష్ట్రపతి తిరస్కరించడంతో ఇది మరింత ముదిరేలా కన్పిస్తోంది. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి.

# జనవరి నుంచి 682 మంది భారతీయులను తిప్పిపంపిన అమెరికా

న్యూఢిల్లీ: ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 682 మంది భారతీయులను అమెరికా తిప్పి పంపిందని కేంద్రం తెలిపింది. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా అమెరికాలోకి వచ్చిన, అక్కడ నివసిస్తున్న వారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. అలా జనవరి నుంచి 682 మంది భారతీయులు బహిష్కరణకు గురయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. బహిష్కరణ ముప్పు పొంచి ఉన్న, సరైన పత్రాలు లేక న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న భారతీయులకు మద్దతుగా తీసుకుంటున్న చర్యలను కేంద్రమంత్రి తెలియజేశారు. ఈ బహిష్కరణకు గురైన వారిలో చాలామంది చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. కానీ వారిని అమెరికా సరిహద్దులోనే అరెస్టు చేసి, వెరిఫికేషన్ తర్వాత భారత్‌కు తిప్పి పంపించారు. అయితే దీనివల్ల అక్కడ నుంచి వచ్చే రెమిటెన్స్ (విదేశాల నుంచి భారతీయులు పంపే డబ్బులు) పైఎలాంటి ప్రభావం ఉండదని మంత్రి వెల్లడించారు. అక్రమ వలసలకు కారణమవుతున్న ఏజెంట్లు, మానవ అక్రమ రవాణా సిండికేట్లపై దర్యాప్తు కొనసాగుతోందని మంత్రి తెలిపారు. డంకీ మార్గాల ద్వారా ఈ వలసలు చోటు చేసుకుంటున్నాయి. విదేశాలకు అక్రమంగా వెళ్లేందుకు అనుసరించే మార్గాన్నే డంకీ రూట్‌గా వ్యవహరిస్తుంటారు. ఇది పంజాబీ వాడుక భాష నుంచి వచ్చింది. అంటే ఎటువంటి ప్రణాళిక లేకుండా ఒకచోట నుంచి మరో చోటుకు వెళ్లడం, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి షిప్ కంటైనర్లు, వాహనాల్లో రహస్య కంపార్టుమెంట్లలో దేశ సరిహద్దులు దాటిస్తారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఏజెంట్లు డబ్బులు వసూలు చేస్తారు. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఇతర దేశాలకు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తారు.

# ఇదిగో.. ఇదే గోల్డ్ కార్డ్!

## ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ప్రదర్శించిన ట్రంప్



అమెరికా పౌరసత్వం కోరుకునే సంపన్నులకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'గోల్డ్ కార్డు' ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ గోల్డ్ కార్డ్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను ఆయన విడుదల చేశారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో ఆయన దీన్ని ప్రదర్శించారు. ట్రంప్ చిత్రంతో ఉన్న గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లతో ఎవరైనా సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. దీన్ని తానే మొదట కొనుగోలు చేసినట్టు ప్రకటించారు. అయితే, రెండోది ఎవరు కొంటారనేది తెలియదన్నారు. ఈ గోల్డ్ కార్డ్ రెండు వారాల్లో అమ్ముడయిపోతుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. ఈబీ–5 వీసా విధానాన్ని రద్దుచేసి రూ.43.5 కోట్లు (50 లక్షల డాలర్లు) వెచ్చించేవారికి గోల్డ్ కార్డు అందిస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని కొనుగోలు చేసినవారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని అందజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులను ఆకర్షించేందుకే దీనిని ప్రవేశపెట్టామని, వారు అమెరికాకు వచ్చి భారీగా ఖర్చు పెడితే స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఈ కార్డుకు భారీగా గిరాకీ వచ్చిందని, ఒక్కరోజే 1000 కార్డులను విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీవల ప్రకటించారు. వీటిద్వారా 5 బిలియన్ డాలర్లు సేకరించామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 3.7 కోట్ల మందికి ఈ కార్డు కొనే సామర్థ్యం ఉందన్నారు. ఈబీ–5 ప్రోగ్రామ్‌వల్ల జరుగుతున్న మోసాలు, ఇతర అక్రమాలను అరికట్టేందుకు వీటిని తీసుకొస్తున్నట్టు తెలిపారు. చట్టబద్ధ ఇన్వెస్టర్లకు పౌరసత్వం, శాశ్వత నివాసం కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈబీ–5 వీసా విధానాన్ని అమెరికా 1990లో తీసుకొచ్చింది. వేలాదిమంది ఈ ఇన్వెస్టర్ వీసాలను పొందారు. అయితే, ఈ విధానంతో మోసాలు జరుగుతున్నాయని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని ఇటీవల జరిపిన అధ్యయనంలో తేలింది. దీంతో 2022లో కొన్ని సవరణలు చేశారు. తాజాగా దీని స్థానంలో గోల్డ్ కార్డును ట్రంప్ ప్రకటించారు.

# డ్రాగన్.. తగ్గేదే లే!

### - అమెరికాపై 34శాతం సుంకాలు



అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో తామూ ఏమాత్రం తగ్గేదే లేదని చైనా బలమైన సంకేతాలు పంపింది. తాజాగా వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం టారిఫ్‌లను విధిస్తున్నట్టు ప్రకటించింది. అమెరికానుంచి దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై ఇది వర్తిస్తుందని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఏప్రిల్ 10న ఇది అమల్లోకి రానున్నట్టు వెల్లడించింది. వాషింగ్టన్ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు విరుద్ధమని ఆరోపించింది. ఏకపక్షంగా ఆర్థిక బెదిరింపులకు పాల్పడుతోందని వెల్లడించింది. "చైనాలోని టారిఫ్ చట్టం, కస్టమ్స్ చట్టం, విదేశీ వ్యాపార చట్టం, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ప్రకారం స్టేట్ కౌన్సిల్ ఆమోదంతో అమెరికానుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ఏప్రిల్ 10 మొదలు అదనపు సుంకాలు విధిస్తున్నాం" అని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఈ కొత్త నిర్ణయంతో ప్రస్తుతం అమెరికా నుంచి దిగుమతులపై ఉన్న పన్నులకు అదనంగా ఈ టారిఫ్‌లు కూడా విధించనున్నారు. కానీ, ఇప్పటికే అమల్లో ఉన్న పన్ను, ఇతర మినహాయింపు పాలసీలు కూడా కొనసాగనున్నాయి. మార్గం మధ్యలో ఉన్న సరకులు మే 19లోపు చేరుకొంటే.. వాటికి మాత్రం మినహాయింపు లభించనుంది. నిన్న ట్రంప్ 34శాతం అదనపు సుంకాలను విధించడంపై బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తాము తగిన విధంగా ప్రతిస్పందిస్తామని పేర్కొంది. చైనానుంచి అమెరికాకు ఏటా సుమారు 438 బిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి అవుతుంటాయి.

ఇక అమెరికాతో వాణిజ్య చర్చలపై చైనా స్పందిస్తూ.. తాము వాణిజ్య ఆందోళనలపై వాషింగ్టన్‌తో టచ్‌లో ఉన్నామని చెప్పారు. సమ హోదాలో చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకొంటామని బీజింగ్ వెల్లడించింది. "చైనా సహా పలు దేశాలపై అమెరికా పరస్పర సుంకాలను విధించింది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అంతేకాదు.. నిబంధనల ఆధారంగా పనిచేసే బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పట్టించుకోలేదు. మా ప్రయోజనాలను రక్షించుకొనేందుకు స్పందించే హక్కు మాకుంది" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. ఆసియాన్, ఐరోపా సమాఖ్యల తర్వాత అత్యధికంగా చైనా వస్తువులు అమెరికాకే ఎగుమతి అవుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. 2024లో అమెరికా–చైనాల మొత్తం వాణిజ్యం విలువ 582.4 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి చైనా దిగుమతి చేసుకొనే వస్తువుల విలువ 143.5 బిలియన్ డాలర్లుగా ఉంది.




## బిమ్ స్టెక్ దేశాల చెల్లింపు వ్యవస్థతో యూపీఐ అనుసంధానం: ప్రధాని మోదీ

బిమ్ స్టెక్ సదస్సు కోసం థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ కీలక ప్రతిపాదన చేశారు. ఈ దేశాల మధ్య చెల్లింపు వ్యవస్థలతో యూపీఐ అనుసంధానం కోసం పిలుపునిచ్చారు. ఈ చర్యతో సభ్యదేశాల మధ్య వ్యాపారం, వాణిజ్యం, పర్యాటకం వృద్ధి చెందుతాయని వ్యాఖ్యానించారు. అలాగే బిమ్ స్టెక్ ఛాంబర్ ఆఫ్ కామర్సు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆరవ బిమ్ స్టెక్ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో స్థానిక కరెన్సీలో వ్యాపారాన్ని ప్రోత్సహించే మార్గాలను అన్వేషించాలని సూచించారు. విపత్తు సంసిద్ధత, పునరావాసంపై ఒకరికొకరు సహకరించుకునేందుకు భారత్‌లో బిమ్ స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఇటీవల మయన్మార్, థాయిలాండ్ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. థాయిలాండ్ ఈ విపత్తు తీవ్రత స్వల్పంగానే ఉన్నప్పటికీ.. మయన్మార్ తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో మోదీనుంచి ఈ ప్రతిపాదన వచ్చింది. ఈ సదస్సులో బ్యాంకాక్ విజన్ 2030కి ఆమోదం లభించింది. బంగాళాఖాతం ప్రాంతంలో ఉమ్మడి శ్రేయస్సు, భద్రతకు పరస్పరం కట్టుబడి ఉంటామని సభ్యదేశాలు అందులో పేర్కొన్నాయి. ఈ సదస్సులో భాగంగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. బిమ్ స్టెక్ సదస్సు సందర్భంగా బ్యాంకాక్‌లో వీరి సమావేశం జరిగింది. గత ఆగస్టులో బంగ్లాదేశ్ ప్రభుత్వంలో యూనస్ కీలక బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత ప్రధానితో జరిగిన తొలి సమావేశం ఇదే. ఇక మోదీ థాయిలాండ్ నుంచి శ్రీలంకకు వెళ్లనున్నారు. అక్కడ మూడు రోజులపాటు పర్యటించనున్నారు.

# నా టీంలో మస్క్ ఉండాలి

### అతనిపై అభిమానం చూపిన ట్రంప్



టెస్లా బాస్, డోజ్ సారథి ఎలాన్ మస్క్ అంటే తనకు అభిమానమని.. అతడు వీలైనన్నాళ్లు తన కార్యవర్గంలో కొనసాగాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షించారు. ఆయన గురువారం ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్ని రోజులు వీలైతే అన్ని రోజులు మస్క్ నా కార్యవర్గంలో కొనసాగాలి. అతడిని ఇష్టపడటానికి చాలా కారణాలున్నాయి. ఒకటి: నేను అతడిని ఇష్టపడతాను, రెండు: అతడు అద్భుతంగా పనిచేశాడు, మూడు: అతడు ఓ దేశభక్తుడు" అని ట్రంప్ వివరించారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టాక పాలనలో వ్యయ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన 'డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ' (డోజ్) విభాగానికి మస్క్ సారథ్యం వహిస్తున్నాడు.

అతడికి స్పెషల్ గవర్నమెంట్ ఎంప్లాయి (ఎస్ఈజీ) హోదా ఉంది. అమెరికా చట్టాల ప్రకారం ఏ వ్యక్తికి వరుసగా 130 రోజులకు మించి ఈ హోదాను ఇవ్వకూడదు. ఈ లెక్కన అతడి 130 రోజుల గడువు మే 30తో పూర్తికానుంది. దీనిని ఉద్దేశించే ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. "మేం తొందరపడటంలేదు.. కానీ, మస్క్ వెళ్లిపోవాల్సిన సమయం వస్తుంది. ఆయన నిర్వహించటానికి చాలా కంపెనీలున్నాయి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఎలాన్ ఎప్పుడు డోజ్ వీడతారనే కచ్చితమైన తేదీని మాత్రం ట్రంప్ చెప్పకపోవడం గమనార్హం. "కొన్ని నెలల్లోనే ఇది జరగొచ్చు" అని ముక్తసరిగా చెప్పారు. అతడు తనకు ఇష్టం వచ్చినన్నాళ్లు కార్యవర్గంలో కొనసాగొచ్చని ట్రంప్ ప్రకటించారు. మస్క్‌ను తన కార్యవర్గంలో కొనసాగించేందుకు వీలుగా ఏమైనా ఇతర బాధ్యతలు అప్పగిస్తారా..? అని విలేకర్లు ప్రశ్నించారు. దీనికి ట్రంప్ బదులిస్తూ "నేను చేస్తాను. మస్క్ గొప్ప వ్యక్తి" అని అన్నారు.

***మస్క్ తర్వాత కూడా డోజ్ పని కొనసాగుతుంది..!***

మస్క్ వైదొలగిన తర్వాత కూడా డోజ్ తన పనిని కొనసాగిస్తుందని ట్రంప్ చెప్పారు. క్యాబినెట్ సెక్రటరీలు దీని బాధ్యతలు స్వీకరిస్తారు. ఇక డోజ్‌లోని ఉద్యోగులు ఫెడరల్ ఏజెన్సీల్లో కీలక స్థానాల్లో నియమిస్తామన్నారు. ఇటీవల డోజ్ గుర్తించిన లోపాలు చాలా భయంకరంగా ఉన్నాయన్న ట్రంప్.. మిగిలిన వివరాలను మాత్రం వెల్లడించలేదు. డోజ్ విషయంలో గొప్పతనం మస్క్‌కు చెందుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

# వస్తే డాలర్లు.. పోతే లుట్నిక్

### టారిఫ్‌ల పెంపు వ్యూహంపై ట్రంప్ టీం యోచన

చిన్నా–పెద్ద, ప్రత్యర్థి– మిత్ర దేశమనే తేడా లేకుండా దాదాపు అన్ని దేశాలపై సుంకాల మోత మోగించిన ట్రంప్.. వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. వీటి ప్రభావాలను నిశితంగా విశ్లేషిస్తున్న ప్రపంచ దేశాలు ఆచితూచి స్పందిస్తున్నాయి. అయితే, ఈ నిర్ణయాల వెనుక అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ కూడా కీలక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. ఒకవేళ సుంకాల 'వ్యూహం' తిరగబడితే అందుకు లుట్నిక్‌ను బాధ్యుడిని చేసేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైందనే వాదన వినిపిస్తోంది.

**సుంకాలతో ఆదాయమే..**

ట్రంప్ కేబినెట్‌లో వాణిజ్యశాఖ మంత్రిగా కొనసాగుతున్న హోవార్డ్ లుట్నిక్.. కాంటర్ ఫిట్జెరాల్డ్ సంస్థకు మాజీ సీఈవో. ట్రంప్ ఆర్థిక విధానాల చర్చల్లో ఆయన పాల్గొన్నారు. సుంకాలు సహా ట్రంప్ యంత్రాంగం రూపొందించిన వాణిజ్య, ఆర్థిక వ్యూహాల్లో కీలకంగా వ్యవహరించారు. తాజా పరిణామాలతో అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ.. లుట్నిక్ మాత్రం వీటివల్ల అమెరికాకు ఆదాయం వస్తుందని వాదిస్తున్నారు. సుంకాల విధానాన్ని సమర్థించడమే కాకుండా, అధిక టారిఫ్‌లు విధించడానికి లుట్నిక్ మొగ్గు చూపుతున్నట్టు వైట్‌హౌస్ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఒకవేళ టారిఫ్‌ల వ్యూహం విఫలమైతే వాణిజ్యశాఖ మంత్రిని బాధ్యుడిని చేసేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైందనే వాదన జరుగుతోంది. అయితే, అమెరికా పరిశ్రమలు, కార్మిక శక్తిని బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలకు అనుగుణంగానే ట్రంప్ యంత్రాంగం మొత్తం నడుచుకుంటుందని వైట్ హౌస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఆధునిక అమెరికా చరిత్రలోనే అత్యుత్తమ వాణిజ్య బృందాన్ని ట్రంప్ ఏర్పాటు చేశారని చెబుతున్నాయి.

**దీటుగా స్పందనలు..!**

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 180 దేశాలపై ట్రంప్ యంత్రాంగం సుంకాలు విధించింది. ఈ బాదుడుతో ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపడంతోపాటు ఆయా దేశాల్లో పలు రంగాలపై ఇవి తీవ్ర ప్రభావం చూపనున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా ప్రతీకార సుంకాలకు ప్రతిస్పందనగా ఆయా దేశాలు టారిఫ్‌లు విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అగ్రరాజ్యంలో వినియోగదారులపై ఈ భారం పడటంతోపాటు అక్కడ మాంద్యం తప్పదని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. మరోవైపు టారిఫ్ చర్యలను సమర్థించుకుంటున్న ట్రంప్.. విదేశీ వస్తువులపై అమెరికా ఆధారపడటాన్ని ఇది అంతం చేస్తుందని చెబుతున్నారు.



# ధోనీనే నా తండ్రి..!

*- యంగ్ క్రికెటర్ పతిరణ*

క్రికెట్ ప్రపంచంలో ప్రతిభను గుర్తించి, యువ క్రికెటర్లను తీర్చిదిద్దే వారిలో మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ముందువరుసలో ఉంటాడన్న సంగతి తెలిసిందే. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజ క్రికెటర్లు కూడా ధోనీ నాయకత్వంలో ఎదిగిన వారే. కోహ్లీ కెరీర్ తొలినాళ్లలో అతడికి ధోనీ పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచాడు. అలానే రోహిత్ ప్రతిభను మరింతగా వినియోగించుకోవాలంటే ఓపెనర్‌గా పంపాలని ధోనీ చేసిన సూచనే, హిట్ మ్యాన్ కెరీర్‌ను మలుపుతిప్పింది. ఇంకా ఎంతో మంది క్రికెటర్లు కూడా ధోనీ నాయకత్వంలో, ఆధ్వర్యంలో ఎదిగిన వారే. ఇప్పుడు ఆ జాబితాలోకి మరో క్రికెటర్ కూడా వచ్చి చేరాడు. మహీ గైడెన్స్ వల్లే తాను గొప్ప క్రికెటర్‌గా ఎదుగుతున్నానని బలంగా చెప్పాడు. అతడు మరెవరో కాదు మతీశా పతిరణ.

### సంగీత కుటుంబం నుంచి క్రికెట్ లోకి..

పతిరణ.. సంగీత కుటుంబానికి చెందిన వాడు. మతీశా పతిరన సర్టిఫైడ్ పియానిస్ట్.. సింగర్. బేస్‌బాల్‌తో క్రీడల కెరీర్‌ను ప్రారంభించాడు. అతడికి మొదట్లో క్రికెట్‌తో పెద్దగా పరిచయం లేదు. అనుకోకుండా ఇతరుల సూచనతో క్రికెట్ లోకి అడుగుపెట్టాడు. కానీ అతడి టాలెంట్‌ను సీఎస్కే నెట్స్ లో మహేంద్ర సింగ్ ధోనీనే మొదటగా గుర్తించి ప్రోత్సాహించాడు! తొలి పరిచయంలోనే ఈ యువ పేసర్‌లో ఏదో ప్రత్యేకత ఉందని ధోనీ గమనించాడు.

### ధోనీ వల్లే ఐపీఎల్ అరంగేట్రం

పతిరణ ప్రతిభ చూసిన చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంఛైజీ, అతడిని ఐపీఎల్ 2022 సీజన్‌లో అన్ క్యాప్డ్ ఓవర్సీస్ ప్లేయర్ గా రూ. 20 లక్షలకు కొనుగోలు చేసింది. గాయపడిన అడమ్ మిల్నే స్థానంలో అతడికి అవకాశం ఇచ్చింది. అప్పటి నుంచి ధోనీ మార్గదర్శకత్వంలో పతిరణ ఎదుగుతూ వస్తున్నాడు. ఇప్పటివరకు శ్రీలంక తరపున అతడు 31 మ్యాచ్‌లు కూడా ఆడాడు.

### ధోనీ నా తండ్రి..!

తాజాగా సీఎస్కే షేర్ చేసిన ఓ వీడియోలో పతిరణ తల్లిదండ్రులు ధోనీ గురించి భావోద్వేగంగా మాట్లాడారు. తమ కొడుకు కెరీర్ పై ధోనీ ఎంతటి ప్రభావం చూపాడో వివరించారు "ఎంఎస్ ధోనీ గురించి మాటల్లో చెప్పలేం. అతడు నిజమైన దేవుడు. పతిరణ తన తండ్రిని ఎంతగా గౌరవిస్తాడో.. అలాగే ధోనీని కూడా గౌరవిస్తాడు." అని పతిరణ తల్లి చెప్పుకొచ్చారు. "శ్రీలంకలో నువ్వే నా తండ్రి, కానీ ఇండియాలో ధోనీనే నా తండ్రి అని నా కొడుకు అంటుంటాడు" అని పతిరణ తండ్రి చెప్పారు. "ధోనీ నా తండ్రిలా భావిస్తాను. క్రికెట్‌లో నన్ను అంతకుమించిన స్థాయికి తీసుకెళ్లింది ధోనీనే. నన్నుఆయన ప్రోత్సహించిన తీరు.. ఇంట్లో నా తండ్రి ఇచ్చిన మద్దతుతో సమానం" అని పతిరణ చెప్పుకొచ్చాడు.

### అదే అతడి ప్రత్యేకత..

ఐపీఎల్ 2023లో పతిరణ మంచిగా రాణించాడు. ఆ సీజన్‌లో చెన్నై విజేతగా నిలవడంలో కీలకంగా వ్యవహరించాడు. 12 మ్యాచ్‌ల్లో 19 వికెట్లు పడగొట్టాడు. 2024లోనూ తన ఫామ్‌ను కొనసాగిస్తూ 6 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీశాడు. దీంతో రూ.13 కోట్లకు రిటైన్ చేసుకుని సీఎస్కే. సీఎస్కే తరఫున ఇప్పటివరకు 22 మ్యాచ్‌లు ఆడి 39 వికెట్లు తీయగా, అతడి ఎకానమీ రేట్ 7.88గా ఉంది. అతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్ 4/28. డెత్ బౌలర్‌గా పరుగులను నియంత్రించడం.. వికెట్లు తీయడం ఇతడి ప్రత్యేకత.

# ఉత్కంఠ పోరులో ముంబయిపై లక్నో విజయం

ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన ఉత్కంఠ పోరులో హౌం గ్రౌండ్ లో లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. 12 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్‌పై గెలుపొందింది. ఐపీఎల్ 18లో లక్నోకు ఇది రెండో విజయం. 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముబయి ఇండియన్స్ పోరాడి ఓడింది. హార్దిక్ పాండ్య బంతితో, బ్యాట్ తో పోరాడిన ఫలితం దక్కలేదు. చివర్లో శార్దూల్ ఠాకూర్ ముంబయి జట్టును బాగా కట్టడి చేశాడు. ముంబయి విజయానికి చివరి ఓవర్లో 22 పరుగులు అవసరం కాగా, 9 పరుగులే వచ్చాయి. దీంతో ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 191 రన్స్ కు పరిమితమైంది.

ముంబయి బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ (43 బంతుల్లో 9 ఫోర్లు, ఓ సిక్స్ సాయంతో 67 పరుగులు) నమన్ ధీర్ (24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సుల సాయంతో 46 పరుగులు) ధనాధన్ ఆడారు. చివర్లో వచ్చిన తిలక్ వర్మ (23 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో 25 పరుగులు), హార్దిక్ పాండ్య (16 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 28 నాటౌట్ ) దూకుడుగా ఆడారు. శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, ఆవేశ్ ఖాన్, దిగ్వేశ్ సింగ్ తలో వికెట్ తీశారు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (31 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 60 పరుగులు), మార్క్రమ్ (38 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సుల సాయంతో 53 పరుగులు) మంచి శుభారంభం ఇచ్చారు. తొలి వికెట్‌కు ఈ జోడీ 76 పరుగులు చేసింది. ఆ తర్వాత ఆయూష్ బదోనీ (19 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 30 పరుగులు) కీలక ఇన్నింగ్స్ తో రాణించాడు. ఆఖర్లో డేవిడ్ మిల్లర్ (14 బంతుల్లో 3 ఫోర్లు, ఓ సిక్స్ సాయంతో 27 పరుగులు) ధనాధన్ ఆడాడు. కెప్టెన్ రిషబ్ పంత్ (2) మరోసారి విఫలమయ్యాడు. పూరన్ (12), అబ్దుల్ సమద్ (4), శార్దుల్ ఠాకూర్ (5లి), ఆకాశ్ దీప్ (0), అవేశ్ ఖాన్ (2లి) పరుగులు చేశారుముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్య 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. ట్రెన్ బౌల్ట్, అశ్వనీ కుమార్, విఘ్నేశ్ పుత్తూర్ తలో వికెట్ తీశాడు.





# ధోనీ క్రేజ్ కా బాప్..

*- భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చిన క్రిస్ గేల్*



వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో చాలా కాలం పాటు ఆధిపత్యం చెలాయించాడు. ఐపీఎల్‌లోని చాలా రికార్డులు ఇప్పటికీ క్రిస్ గేల్ పేరు మీద నమోద చేయబడ్డాయి. 2013లో పుణె వారియర్స్ క్రిస్ గేల్ 175 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్ చరిత్రలోనే ఓ బ్యాటర్ చేసి అత్యధిక స్కోరు. క్రిస్ గేల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. భారత క్రికెట్ గురించి క్రిస్ గేల్ కు చాలా వరకు తెలుసు. ఈ క్రమంలో క్రిస్ గేల్ కొంత మంది భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని క్రేజ్ గురించి కూడా క్రిస్ గేల్ మాట్లాడాడు. ఐపీఎల్‌కు ఎంఎస్ ధోని ఎంతో విలువ తీసుకోచ్చాడని గేల్ చెప్పాడు. మరింత వన్నె తేవడంలో ధోనిదే కీలక పాత్ర అని అన్నాడు.

### భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇచ్చిన క్రిస్ గేల్

వెస్టిండిస్ దిగ్గజం క్రిస్ గేల్ భారత ఆటగాళ్లకు రేటింగ్ ఇస్తూ ఆసక్తికరమైన విషయాలు చెప్పాడు. భారత క్రికెటర్ల రేటింగ్ ఇవ్వాల్సి వస్తే.." రుతురాజ్ గైక్వాడ్‌కు 7, యశస్వి జైస్వాల్‌కు 9, శుభ్‌మన్ గిల్‌కు 9 రేటింగ్ ఇస్తాను. సన్ రైజర్స్ హైదరాబాద్ కు అద్భుత ఆరంభాలు ఇచ్చిన అభిషేక్ శర్మకు 8 మార్కులు కేటాయిస్తా. కేఎల్ రాహుల్‌కు 8, సూర్యకుమార్ యాదవ్‌కు 9, హార్దిక్ పాండ్యాకు 7 మార్కులు ఇస్తాను. శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ లకు చెరో 8 మార్కులు ఇస్తాను."అని క్రిస్ గేల్ వెల్లడించాడు.

### ధోనికి క్రిస్ గేల్ మద్దతు

ఇదిలా ఉండగా.. లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయడంపై విమర్శలు ఎదుర్కొంటున్న ఎంఎస్ ధోనికి క్రిస్ గేల్ మద్దతు ఇచ్చాడు. ఐపీఎల్‌కు ధోని చాలా ముఖ్యమని క్రిస్ గేల్ అభిప్రాయపడ్డాడు. ధోనితో ఐపీఎల్ కు విలువ పెరుగుతుందని.. అతడు ఎంతకాలం ఆడాలనుకుంటే అప్పటిదాకా కొనసాగించాలని అన్నాడు. ఐపీఎల్ నుంచి ధోని తప్పుకోవాలని ఎవరూ అనుకోవద్దన్నాడు. గొప్ప వ్యక్తిపై మనం అలా స్పందిస్తే అభిమానులకు తప్పుడు సందేశం వెళ్తుందన్నాడు. తన జట్టును ఛాంపియన్ గా నిలిపిన ధోని ఒక వేళ టోర్నీ నుంచి నిష్క్రమిస్తే సీఎస్కే కాదు.. టోర్నీకి కూడా ఇబ్బందికరమేనని క్రిస్ గేల్ అన్నాడు. ధోని లాంటి వ్యక్తికి మీరు అలాంటి సందేశం పంపకూడదని.. ఎందుకంటే ధోని ఐపీఎల్‌కు చాలా విలువను తీసుకొచ్చాడని క్రిస్ గేల్ పేర్కొన్నాడు.

ఈ సీజన్‌లో 9వ నంబర్‌లో ధోనీ బ్యాటింగ్‌కు రావడం గేల్ స్పందించాడు. ధోని ఎక్కడ ఆడినా అభిమానులు భారీగా వస్తారని.. ఇలాంటి వ్యక్తితో ఐపీఎల్ విలువ భారీగా పెరుగుతూనే ఉంటుందన్నాడు. ఇప్పటికీ ఎంఎస్ ధోని వికెట్ కీపింగ్ నైపుణ్యం అద్భుతమని చెప్పుకొచ్చాడు. ప్రతి ఒక్కరూ ధోని నైపుణ్యాలను చూడాలనుకుంటారని.. ధోని 11వ స్థానంలో వచ్చినా ఇబ్బందేం లేదన్నాడు. ధోనిని మైదానంలో చూసేందుకే ఫ్యాన్స్ స్టేడియాలకు వస్తారని.. ధోని వల్లే ప్రేక్షకులు సీఎస్కేకు మద్దతు ఇస్తారని క్రిస్ గేల్ చెప్పుకొచ్చాడు.



## దక్షిణాది సినిమా వెలిగిపోతోంది

హిందీ చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటోన్న తాజా ఇబ్బందులను ఉద్దేశించి నటుడు విజయ్ దేవరకొండ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ పరిశ్రమ త్వరలోనే తిరిగి పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు దక్షిణాది సినిమాలకు విశేష ఆదరణ లభిస్తోందని గుర్తు చేశారు. తెలుగు సినిమా ఈ స్థాయికి చేరడం వెనక ఎంతోమంది శ్రమ, కృషి ఉందన్నారు. 'బాహుబలి' సినిమాని ఉదహరిస్తూ విజయ్ దేవరకొండ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "దక్షిణాది చిత్రపరిశ్రమ ఇప్పుడు ఉన్నతస్థాయిలో రాణిస్తోంది. ఇప్పుడైతే ఈ చిత్ర పరిశ్రమకు దేశవిదేశాల్లో గుర్తింపు ఉంది. ప్రేక్షకులు మా సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ, ఒకానొక సమయంలో ఇక్కడి సినిమాలకు సరైన గుర్తింపు ఉండేది కాదు. కాబట్టి, ఇదొక సర్కిల్ లాంటిది. రానున్న ఐదు లేదా పదేళ్లలో పరిస్థితులు మరోవిధంగా మారొచ్చు. బాలీవుడ్‌లో ఇప్పుడు ఒక లోటు ఏర్పడింది. ఆ లోటును తీర్చేందుకు త్వరలోనే కొత్త దర్శకులు పుట్టుకొస్తారు. హిందీ చిత్రపరిశ్రమ గొప్ప దర్శకులను ప్రేక్షకులకు అందించనుందని నమ్ముతున్నా. కాకపోతే వారు.. ముంబయికి సంబంధం లేకుండా బయటవారే అయి ఉంటారని అనిపిస్తుంది" అని విజయ్ దేవరకొండ అన్నారు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్ డమ్' కోసం వర్క్ చేస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు.



## సానకు చరణ్ డెడ్లీగిఫ్ట్

దర్శకుడు బుచ్చిబాబుకు రామచరణ్ దంపతులు ప్రత్యేక బహుమతి పంపారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ బహుమతి తనకెంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. ఇటీవల రామ్‌చరణ్ 40వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఆయన పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబుకు చరణ్ దంపతులు హనుమాన్ చాలీసా పుస్తకాన్ని, హనుమంతుడి ప్రతిమను గిఫ్ట్‌గా పంపారు. 'నా మనసులో నీకెప్పుడూ ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ఆ హనుమంతుడి ఆశీస్సులు నీపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను' అని రాసి ఉన్న నోట్, శ్రీరాముని పాదుకలను కూడా పంపారు. ఆ ఫొటోలను పంచుకున్న బుచ్చిబాబు ఈ బహుమతి మీ ప్రేమను తెలియజేస్తుందంటూ రామ్ చరణ్, ఉపాసనను ట్యాగ్ చేస్తూ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా 'పెద్ది' సినిమా తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. ఇటీవలే ఈ సినిమా హీరో ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా అది ఆదరణను సొంతం చేసుకుంది. క్రీడా నేపథ్యంలో, మూలాల్ని ఆవిష్కరించే ఓ గ్రామీణ కథగా ఈ చిత్రం రూపొందుతున్నట్టు సమాచారం. గుర్తింపు కోసమే పెద్ది పోరాటం చేస్తాడని రామ్‌చరణ్ సామాజిక మాధ్యమాల ద్వారా పేర్కొన్నారు. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.

### బ్లో అప్



అనసూయ భరద్వాజ్

## బయోపిక్‌లో శివానీ



రాజశేఖర్–జీవితల కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంటున్నారు నటి శివానీ రాజశేఖర్. తాజాగా మరో ప్రతిష్టాత్మకమైన సినిమాలో ఆమె అవకాశం సొంతం చేసుకున్నారు. దర్శకుడు కృష్ణకుమార్ రామకుమార్ తెరకెక్కించనున్న జీడీ నాయుడు బయోపిక్‌లో ఆర్ మాధవన్‌తో పాటు స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. 'రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్'తో ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ జీవితాన్ని తెరపైకి తీసుకొచ్చిన మాధవన్ ఇప్పుడు మరో బయోపిక్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. 'ది ఎడిసన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన జిడి నాయుడు బయోపిక్‌లో ఆయన టైటిల్ పాత్ర పోషించనున్నారు. ఆయనతోపాటు శివానీ రాజశేఖర్ స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. జూన్‌నుంచి షూటింగ్‌లో పాల్గొననున్నారు. జిడి నాయుడు పూర్తి పేరు గోపాలస్వామి దొరస్వామి నాయుడు. కోయంబత్తూర్‌లో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రయోగాలపై ఆసక్తితో పలురంగాల్లో ఎన్నోఆవిష్కరణలు చేశారాయన. ముఖ్యంగా ఎలక్ట్రికల్ ఫీల్డ్‌లో విప్లవం సృష్టించారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ మోటారు రూపొందించింది ఆయనే. మిరాకిల్ మ్యాన్‌గానూ ఆయన గుర్తింపు పొందారు. జి.డి.నాయుడు వృత్తిపరమైన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలతో పాటు వ్యక్తిగత జీవితాన్ని ఈ సినిమాలో చూపించనున్నారని సమాచారం.

## అదే.. ఆత్మవిశ్వాసం పెంచింది



"కథానాయికగా నాకు 'కుమారి 21 ఎఫ్' గుర్తింపునిస్తే... నాలోని నటిని ఆవిష్కరించింది 'ఓదెల రైల్వేస్టేషన్'. ఈ సినిమాకి కొనసాగింపు ఈ స్థాయిలో ఉంటుందని, అందులోనూ నేను నటిస్తానని ఊహించలేదు" అంటోంది హీరోయిన్ హెబ్బా పటేల్. 'ఓదెల రైల్వేస్టేషన్' సినిమాకి కొనసాగింపుగా రూపొందిన చిత్రమే.. 'ఓదెల 2'. ఇందులో తమన్నా ప్రధానపాత్ర పోషించారు. తొలిభాగంలో సందడి చేసిన హెబ్బాపటేల్, వశిష్ఠ ఎన్ సింహఇందులోనూ నటించారు. సంపత్ నంది పర్యవేక్షణలో...అశోక్ తేజ దర్శకత్వం వహించిన ఈచిత్రం ఈనెల 17న రానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో హెబ్బా మాట్లాడుతూ.. "దర్శకుడు సంపత్ నంది నన్ను నమ్మడంతోనే 'ఓదెల రైల్వేస్టేషన్' చేశా. ఆ సినిమా నా కెరీర్‌కి ఓ మలుపు. ఆ కథ, అందులో నా పాత్ర చెప్పినప్పుడు నేను ఇలాంటి పాత్రని చేయగలనా? అని అడిగా. కానీ సంపత్ నంది ప్రయత్నించి చూడమన్నారు. ఆయన నమ్మకంనాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఆ సినిమాలోని రాధ పాత్ర నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అయితే దానికి కొనసాగింపుగా మరో సినిమా ఉంటుందని అప్పట్లో ఊహించలేదు. తొలి భాగం కంటే భారీగా 'ఓదెల 2' రూపొందడం ఎంతో తృప్తినిచ్చింది. తొలి భాగం సినిమా హత్య నేపథ్యంలో సాగే కథ అయితే, ఇది అతీంద్రియ శక్తుల నేపథ్యంలో సాగే థ్రిల్లర్".

"చాలా రకాల కథలు చేశాను కానీ, ఇప్పుడైతే కామెడీ ప్రధానమైన సినిమాలు చేయాలని ఉంది.నా కెరీర్ పదేళ్ల ప్రయాణాన్ని పూర్తిచేసుకుంది.ఎన్నో ఆటుపోట్లు ఎదురయ్యాయి. అయినా కెరీర్ పరంగా తృప్తిగా ఉన్నాను. విజయాలు, పరాజయాలు ఏవీ శాశ్వతం కాదు, పనిచేస్తూ వెళ్లడమే ముఖ్యమని నమ్మా. ఇంకో పదేళ్లు ఇలాగే మంచి పాత్రలతో ప్రయాణం చేస్తాననే నమ్మకముంది. తెలుగులో రెండు సినిమాలు విడుదలకు సిద్ధం అవుతున్నాయి. కన్నడలో ఓ సినిమా చేస్తున్నా" అని వివరించింది హెబ్బా.



## ఫౌజీ కేమియోగా దిషా..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రాలు వరుసగా తెరకెక్కుతూ ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి. దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో 'ది రాజా సాబ్' చిత్రంతో పాటు దర్శకుడు హను రాఘవపూడి డైరెక్షన్‌లో 'ఫౌజీ' చిత్రంలో ప్రభాస్ నటిస్తున్నాడు. ఈ సినిమాను పీరియాడిక్ వార్ మూవీగా దర్శకుడు తెరకెక్కిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో ప్రభాస్ పాత్ర ప్రేక్షకులను స్టన్ చేయడం ఖాయమని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. అలాగే, ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ వార్త సినీ సర్కిల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ బ్యూటీ దిషా పటాని ఓ కేమియో పాత్రలో నటించబోతున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇమాన్వి నటిస్తోంది. ఆమె పాత్రతో పాటు మరో ముఖ్యమైన రోల్ కూడా ఉందని.. దీని కోసమే దిషా పటానిని దర్శకుడు అప్రోచ్ అయినట్టు వార్తలు వస్తున్నాయి. కాగా, ప్రభాస్ సరసన దిషా పటాని ఇప్పటికే 'కల్కి 2898 ఎడి' చిత్రంలో నటించింది. నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఇక ఇప్పుడు ప్రభాస్ సరసన దిషా కేమియో పాత్రలో నటించనుందనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి దీనిపై అధికారిక ప్రకటన అయితే రావాల్సి ఉంది.

## అప్సెట్టయ్యాడుగా..!

తన సినిమాటిక్ యూనివర్స్‌ని పరిచయం చేసి తెలుగు ఆడియెన్స్‌కి థియేటర్స్‌లో క్రేజీ ఎక్స్‌పీరియన్స్ అందించిన వారిలో యువ దర్శకుడు శైలేష్ కొలను ఒకరు. మరి శైలేష్‌నుంచి తన హిట్ ఫ్రాంచైజ్‌లో మూడో సినిమా వస్తుంది. నాచురల్ స్టార్ నాని నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాలో మరో స్టార్ నటుడు క్లైమాక్స్‌లో కనిపిస్తారనే టాక్ ఓ రేంజ్‌లో వైరల్ అయ్యింది. అయితే ఈ సినిమాలో మరో స్టార్ ఉన్నాడనే లీక్‌తో దర్శకుడు బాగా డిజప్పాయింట్ అయ్యాడు. తను, తమ టీం ఎప్పుడూ ఆడియెన్స్‌కి మంచి ట్రీట్ ఇవ్వాలనే అనుకుంటామని, కానీ దానిని కొంతమంది ముందే ఇలా లీక్ చేసేసి చెడగొడుతున్నారు అన్నట్టుగా శైలేష్ పోస్ట్ పెట్టాడు. కనీసం ఆలోచన కూడా లేకుండా పోస్ట్ చేయడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఈ తరహా రిపోర్టింగ్ కేవలం చిత్ర బృందం కష్టాన్ని దొంగిలించడమే కాదు, ప్రేక్షకుల నుంచి నేరుగా దొంగిలించడంతో సమానమంటూ శైలేష్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.